
# ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకంగా దరఖాస్తులు అందించాలి-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిడమనూరు, మార్చి 19(ప్రజాజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.

11

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 20-3-2025 www.prajajyothinews.com పేజీలు : 10



# నేరానికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం

**ప్రత్యక్షంగా, పరోక్షంగా దీనిలో ఉన్న వారిని ఎవ్వరినీ వదిలిపెట్టం.**

**కేసును వేగంగా దర్యాప్తు చేస్తాం.**

**ఇప్పటికే 9 మందిని అదుపులోకి తీసుకున్నాం.**

**కోర్టులో కేసు వాదనలు త్వరగా జరిగి కఠిన శిక్షలు పడేలా కృషి చేస్తాం.**

**మిర్యాల గ్రామాన్ని సందర్శించిన మల్టిజోన్ 2 ఐజి సత్యనారాయణ ఐపిఎస్**

**తుంగతుర్తి, మార్చి 19,(ప్రజా జ్యోతి)**
ఈనెల17వ తారీకున మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో జరిగిన హత్యకు సంబంధించి బుధవారం మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ ఐపీఎస్ జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తో కలిసి మృతుని గృహంలో బాధితులతో మాట్లాడి పరామర్శించారు. చక్రయ్య హత్యకు గురి కావడం చాలా బాధాకరమని,ఇలాంటి ఘటన జరగకుండా ఉండాల్సిందని అన్నారు. మృతుని భార్యా,పిల్లలు, మనువండ్లు,బంధువులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.నేరస్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టమని ఈ హత్యకు ప్రత్యక్షంగాని, పరోక్షంగాని సంబంధం ఉన్న వారందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని జైలు శిక్షలు పడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చక్రయ్యను వారి సొంత బంధువులు అత్యంత పాశవీకంగా హత్య చేయడం జరిగిందని,దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇవ్వగా మండల పోలీస్ స్టేషన్ లో 19 మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.యాక్టివ్ గా పనిచేసిన ముగ్గురు అల్లుళ్ళు పథకం ప్రకారం హత్య చేయడం జరిగిందని దీనిని పోలీస్ శాఖ అత్యంత సీరియస్ గా తీసుకుంటుందని,రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర డిజిపి,రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారులు చాలా సీరియస్ గా తీసుకోవడం జరిగిందన్నారు.ఈ సంఘటనకు సంబంధించి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఎవరైతే సంబంధం కలిగి ఉన్నారో వారందరిపై చట్టపరంగా కఠినాతి కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.చాలా త్వరితగతిన కేసును చేదిస్తామని తెలిపారు.ఇప్పటికే 9 మందిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నామని,జిల్లా ఎస్పి నరసింహ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఐదు స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,మిగతా వారందరినీ కూడా పట్టుకుంటామని,హత్యకు ఏ విధంగా పథకం



తయారు చేశారనే విషయమై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామన్నారు.ఈ హత్యకు దారి తీసిన కార్యకలాపాలకు సంబంధించన వివరాలు కూడా అధికారుల దృష్టికి వచ్చినవని, కనకటి వెంకన్న గ్రామములో భూముల అమ్మకాలు,కొనుగోలు విషయంలో కలిగించిన ఇబ్బందులను కూడా బాధితులు మా దృష్టికి తీసుకువచ్చారన్నారు.ప్రతిదీ కూడా దర్యాప్తు చేసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు.కనకటి వెంకన్న చేసిన ప్రతి అఘాయిత్యాన్ని వెలికి తీస్తామని అన్నారు.ఈ కేసులో పోలీసు అధికారులు అలసత్వం వహిస్తే అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ విషమైన కొంతమంది పోలీసు అధికారులకు మెమోలు జారీ చేశామన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న సమయంలో ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరమని, ఎవరు కూడా ఇలాంటి వాటికి పాల్పడకూడదని కోరారు. ఇలాంటి చర్యలని రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ తీవ్రంగా భావించి ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు.అలాగే ఈ కేసు దర్యాప్తును వేగవంతంగా చేసి శిక్షలు పడేలా కోర్టులో త్వరితగతిన వాదనలు జరిగేలా కృషి చేస్తామని ఐజి అన్నారు. గ్రామస్తులు శాంతియుతంగా ఉండాలని,ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని కోరారు.వారివెంట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్, అదనపు ఎస్పి నాగేశ్వరరావు, సూర్యాపేట డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక సీఐ శ్రీను,నాగారం సిఐ రఘువీర్,ఎస్ఐ లు,సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది

**బిఆర్ఎస్ పార్టీ వారికి కంటి మీద కునుకు లేకుండా చేసింది ఈ బడ్జెట్**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 19(ప్రజాజ్యోతి):** రూ 3,04,965 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం పాటిస్తూ, ప్రజలకు ఆర్థిక స్థైర్యాన్నిస్తూ,ఇతర రాష్ట్రాల కు స్ఫూర్తి దాయకంగా ఉంది అని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కెల్లా ఇది అత్యున్నతమైన బడ్జెట్ అని ఆయన అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ శాసనసభలో ఈ రోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి సూచికగా ఉంటూ న భూతో న భవిష్యత్ గా ఉందనీ, ఇంత అత్యుత్తమమైన బడ్జెట్ ప్రవేశపెట్టడం వలన బిఆర్ఎస్ పార్టీ వారికి కంటిమీద కునుకు లేకుండా పోయిందని రాజేశ్వర రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సునిశిత దృష్టితో పలుమార్లు క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఆలోచించి, ఈ బడ్జెట్ లో అతిముఖ్యమైన రంగాలవారికి మునుపెన్నడూ లేనివిధంగా షెడ్యూల్ కులాల సంక్షేమానికి, పంచాయతీరాజ్ %ఠ%



గ్రామీణ అభివృద్ధికి, వ్యవసాయం, నీటిపారుదల రంగాలకు,ఎలక్ట్రిసిటీ %ఠ% సాంప్రదాయ %ఠ% ఇతర ఇంధనాలకు,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు, షెడ్యూల్ తెగల సంక్షేమానికి, ఆరోగ్య రంగానికి, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి, రోడ్లు %ఠ% భవనాల అభివృద్ధికి, పౌర సరఫరాలకు, మైనార్టీ సంక్షేమం కోసమే కాకుండా ఇంకా అనేక రంగాలకు సమృద్ధిగా తగిన నిధులు కేటాయించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆయన తెలియజేశారు.ఈ బడ్జెట్ లో గ్రామీణ పునరుద్ధరణ,వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థను బలపరచడం, ప్రాథమిక సేవల పై సంపూర్ణ ప్రాధాన్యతనిచ్చి.విద్య, ఆరోగ్యం,మహిళా సాధికారత మరియు యువజనుల సంక్షేమానికి సంబంధించి విస్తృత కేటాయింపులు జరపడమనేది రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతిబింబిస్తున్నాయి అని చెప్పవచ్చని చకిలం అన్నారు.

# పదిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

**-పదిపై ప్రత్యేక దృష్టి -ఇప్పటికే పూర్తయిన సిలబస్**

**-ఉదయం, సాయంత్రం వేళలో ప్రత్యేక తరగతులు**



9

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

**అధికారంలోకి రాగానే 42% రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం-ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే**

**ఎమ్మెల్సీ,డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్**

**బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు శాసనసభలో ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ సంబరాలు**

**నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి క్లాక్ టవర్ వరకు భారీ ర్యాలీ**

**సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం**

**స్వీట్లు పంచి, బాణాసంచా పేల్చి సంబరాలు-పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**నల్గొండ మార్చి 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదం తెలపడంతో హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నల్గొండ పట్టణంలో సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశానుసారం మేం ఎంతో మాకు అంత' అన్న విధంగా బీసీలకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. దేశంలో మొట్టమొదటిసారి ఎస్సీ వర్గీకరణకు శాసనసభలో ఆమోదం తెలిపిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణపై మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను అమలు చేస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. శాసనసభలో బీసీల రిజర్వేషన్ 42 శాతం, ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడంతో ఇకనుంచి ఆ వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించడంతోనే నాలాంటి సామాన్య కార్యకర్తకు ఎమ్మెల్సీగా అవకాశం దక్కిందని ఈ సందర్భంగా శంకర్ నాయక్ తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య మాట్లాడుతూ శాసనసభలో ఈ రెండు బిల్లులకు ఆమోదం తెలపడంతో



అణగారిన వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకొని బిల్లులు ఆమోదింప చేశారని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, దామోదరం రాజనర్సింహలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు గండి చెరువు వెంకన్న గౌడ్, ప్రాంతీయ రవాణా శాఖ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు దుబ్బ అశోక్ సుందర్, కత్తుల కోటి, పోలే జయ కుమార్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాదం అనిల్, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, పిల్లి రమేష్ యాదవ్, పెరిక హరిప్రసాద్, వజ్జ రమేష్ యాదవ్, నాగేశ్వర్ రావు, కిన్నర్ అంజి, తోల కొప్పుల గిరి, సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం : దున్నా శ్రీనివాస్

**నడిగూడెం ,మార్చి 19, ప్రజా జ్యోతి:**
కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం జరుగుతుందని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్ అన్నారు.రాష్ట్ర శాసనసభలో ఎస్సీ ల వర్గీకరణను ఆమోదించటం పట్ల బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర పౌరసరఫరాల,ఇరిగేషన్ శాఖ మంత్రి,ఎస్సీల వర్గీకరణ ఏక సభ్య కమిషన్ చైర్మన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంను గుర్తించి మాదిగల చిరకాల వాంఛ అయిన ఎస్సీల వర్గీకరణ ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వమే కల్పించిందని, ఇప్పుడు బీసీలకు 42 శాతం విద్యా,ఉద్యోగాలలో అవకాశాలు కల్పించేందుకు శాసనసభలో బిల్లు ఆమోదించటం,ఎస్సీల వర్గీకరణ బిల్లు ఆమోదించటం,2026 సంవత్సరంలో జనాభా లెక్కల మేరకు ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచుతామని తెలియజేయడంతో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షపాతిగా రుజువు చేసుకుందన్నారు. ఎస్సీల



వర్గీకరణ,బీసీల రిజర్వేషన్ శాతం పెంపుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రాష్ట్ర మంత్రి మండలి సభ్యులకు ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కరివిరాల మాజీ సర్పంచ్ పాతకోట్ల నాగేశ్వరరావు, శ్రీరంగాపురం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోపాలదాసు గోవిందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంభంపాటి శ్రీనివాస్, మాతంగి మాధవరావు, నూకపంగు వెంకటేశ్వర్లు, లంజపల్లి సైదులు,చేకూరి కృష్ణ,విమలపంగు సుదర్శన్,బొడ్డుపల్లి పిచ్చయ్య, పల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎల్లప్పుడూ బీసీల వైపే ...



**హాలియా,మార్చి19(ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంగళవారం సామాజిక వర్గాల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో బుధవారం అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడో యాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇచ్చిన కుల గణన హామీ ఇచ్చిన మాట తప్పకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,మాజీ కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్,తక్కెళ్ళపల్లి సైదులు,రాజా రమేష్ యాదవ్,బీసీ సంఘం నాయకులు చెరుపల్లి ముత్యాలు, నామిని సుధాకర్,పాండు నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్,నెర్మేట వెంకట్ రెడ్డి, వర్కాల శ్రీనివాస్ రెడ్డి,షేక్ అన్వరుద్ధీన్,కొంగరి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీగా శ్రీనివాస్ బాధ్యతలుస్వీకరణ

**శ్రీనివాసును సన్మానిస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం తదితరులు**

**యాదాద్రి భువనగిరి(ఆలేరు), మార్చి 19(ప్రజాజ్యోతి):** ఉమ్మడి నల్గొండ



జిల్లాకు చెందిన శ్రీనివాస్ నిరుపేద కుటుంబంలో జన్మించి, చేనేత %ూాణూ, ణూ%గా సేవలందిస్తూ, ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ %ూాణ%గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆలేరు పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు ఆయనను గౌరవప్రదంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీనివాస్ కు ఈ పదవిని అప్పగించడంపై యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత కళాకారులు, కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పద్మశ్రీ చింతకింది మల్లేశం, ఆలేరు పట్టణ కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్, ఎలగందుల సిద్ధులు, చేనేత కళాకారులు హాజరై, శ్రీనివాస్ గారిని చేనేత శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, చేనేత కళాకారుల అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రభుత్వం మరియు చేనేత జౌళి శాఖ మంత్రి, కమిషనర్ గారి మార్గదర్శకంలో మరిన్ని పథకాలను అమలు చేయడానికి కృషి చేస్తానని అన్నారు. చేనేత వ్యవస్థను మరింత అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమించి, కళాకారులను ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత కళాకారులు, కార్మిక సంఘ నాయకులు, పద్మశాలి ప్రముఖులు పాల్గొన్నారు.

# రామాలయం నిర్మాణం అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు

## -ఎన్ని అభ్యంతరాలు వచ్చిన రామ మందిరాన్ని నిర్మిస్తాం.

## -హిందూ ధర్మం ధార్మిక సంస్థల హెచ్చరిక

**హుజూర్ నగర్ మార్చి 19 (ప్రజా జ్యోతి)**మున్సిపల్ పరిధిలోని గోవిందపురం శ్రీ హనుమత్ లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నిర్మాణాన్ని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆలయ కమిటీ చైర్మన్ ఇట్టిమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బుల్లెద్దు జైలు అన్నారు. బుధవారం గోవిందపురంలో వివాదాస్పదంగా మారిన రామాలయ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు అభ్యంతరం వ్యక్తం చేయగా మున్సిపల్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.... పురాతన ఆలయ పునర్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు కొంతమంది వ్యక్తులు కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ఆలయ చుట్టూ వాహనాలు వెళ్లేందుకు ఎంతో స్థలం, దారి కూడా ఉన్నదని తెలిపారు. పాత రామాలయ ప్రాంగణంలోని నూతన రామాలయాన్ని నిర్మించనున్నట్లు స్పష్టం చేశారు. మతపరమైన వ్యక్తులు రోడ్డు పేరుతో నిర్మాణం అడ్డుకునేందుకు కుట్ర చేయడం సరికాదన్నారు. రామాలయ కమిటీ, హిందూ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో నూతన రామాలయ ప్రాంగణంలోని నిర్మాణం చేపడుతుండగా హిందూయేతర సంస్థలకు చెందిన వ్యక్తులు నిర్మాణం పై అభ్యంతరం చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖండించారు. రామాలయ ప్రాంగణంలోనే నూతన రామాలయాన్ని నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామని తెలిపారు. గోవిందాపురం లో ఇటీవల నూతనంగా నిర్మించిన క్రైస్తవుల చర్చికి, గతంలో నిర్మించిన అనేక చర్చలకి హిందువులందరూ విరాళాలు ఇచ్చి అభివృద్ధికి సహకరించినామని తెలిపారు. పురాతల ఆలయాన్ని పునర్నిర్మాణం కోసం కృషి చేస్తుండగా హిందూ భక్తుల



మనోభావాలకు విరుద్ధంగా ఇతర సంస్థలకు చెందిన వారు జిల్లా కలెక్టర్, మున్సిపల్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడానికి తీవ్రంగా ఖండించారు. మతం పేరుతో రాజకీయం చేస్తే సహించబోమన్నారు. గోవిందాపురం లోని హిందువులందరూ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుంటే కొంతమంది రామ మందిరాన్ని అడ్డుకుంటున్నారని ఆవేదన చెందారు. ఎవరు ఎన్ని అభ్యంతరాలు పెట్టినా గోవిందాపురంలో 50 లక్షలతో నిర్మించనున్న రామ మందిరాన్ని పూర్తి చేసి తీరుతామని హిందూ ధార్మిక సంస్థల నాయకులు ప్రకటించ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఇట్టి మల్ల బెంజిమెన్, వినోదు, ఊదరి రంజిత్, కామల్ల క్రాంతి, దాసరి రాములు, రాజేష్, బుల్లెద్దు నారాయణ, పాశం కోటమ్మ, పాశం రాంబాబు, పాశం రామరావు, జానకి రాములు, ముత్తమ్మ, జ్యోతి, రామకృష్ణ, దాసరి గురవయ్య, పోతుల ఇందిర, విప్లవ పాల్గొన్నారు.

# రేపటి నుంచి పది పరీక్షలు-ఎంఈవో వెంకన్న నాయక్

## -మార్చి21నుంచి ఏప్రిల్ 04వరకు పది పరీక్షలు

**నిడమనూరు,మార్చి19(ప్రజాజ్యోతి):** నేటి నుంచి నిడమానూరు మండల పరిధిలో పదొవతరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో లావూరి వెంకన్ననాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంఈవో తెలిపారు. మార్చి21 నుంచి ఏప్రిల్ 04వతేదీ వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం12:30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. అనంతరం నిడమనూరు స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మండల విధ్యాధికారి లావూరి వెంకన్న నాయక్ మాట్లాడుతూ



మార్చి21నుంచి ఏప్రిల్ 04వతేదీ వరకు ఉదయం 9:30-మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా 21నతెలుగు ,22న హిందీ, 23న ఆంగ్లం,26గణితం, 28 భౌతిక శాస్త్రం,29జీవశాస్త్రం , ఏప్రిల్ 02నసాంఘిక శాస్త్రం ,03 ఒకేషినల్ లాంగ్ వేజ్ -1,04నఒకేషినల్ లాంగ్ వేజ్ -2 పరీక్షలకు ఉదయం 9:30 - మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్ననట్లు నిడమనూరు ఎంఈవో లావూరి వెంకన్న నాయక్ తెలిపారు. మండలంలోని ఆదర్శపాఠశాలలో(168మంది ),ముకుందాపురం జెడ్పిహెచ్ఎస్(49మంది), నిడమనూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో (167మంది) విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఎస్ ఎస్ సి పరీక్షలను మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లతో పాటు ముగ్గురు సూపరింటెండెంట్ లు, ముగ్గురు డిఫరెంట్ ఆఫీసర్ లు,22మంది ఇన్విజిలేటర్ లు పది పరీక్షా కేంద్రాలకు నియమించినట్లు నిడమనూరు ఎంఈవో లావూరి వెంకన్న నాయక్ తెలిపారు. అదేవిధంగా పది పరీక్షాలకు సీసీ కెమెరాలు అమర్చినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. అదేవిధంగా ఇన్విజిలేటర్ ఎవరు సెల్ ఫోన్లు తీసుకొని విధులకు హాజరు కాకూడదని ఎంఈవో లావూరి వెంకన్న నాయక్ సూచించారు. మండలంలో మొత్తం 384విద్యార్థులు ఎస్ఎస్ సి పరీక్షలకు హాజరవుతున్నారు .ముగ్గురు సూపరింటెండెంట్ లు, ముగ్గురు డిఫరెంట్ ఆఫీసర్ లు,22మంది ఇన్విజిలేటర్ లు పది పరీక్షా కేంద్రాలకు ఆఫీసర్లను నియామకం చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా విధ్యార్థులు అర గంట ముందు పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని సూచించారు . అదేవిధంగా ఒక నిమిషం పరీక్షా సమయానికి అలస్యమైన పరీక్షా కేంద్రాలకు లోపలికి అనుమతి లేకుండా పోయేది. కానీ ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు మాత్రం ప్రభుత్వం వెల్లడించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో ,ముకుందాపురం జెడ్పిహెచ్ఎస్, నిడమనూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో పది పరీక్షా కేంద్రాల ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. విధ్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని మండల విధ్యాధికారి లావూరి బాలునాయక్ ఆదేశించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీటి సౌకర్యం ప్రాథమిక చికిత్స కొరకు డాక్టర్లను ప్రతి సెంటర్ వద్ద నియమించారు. వారివెంట,చీఫ్ సూపరింటెండెంట్ లు ఉపాధ్యాయులు,తదితరులు ,పాల్గొన్నారు

# మండల మహిళా సమాఖ్య సభ్యులకు శిక్షణ



**నడిగూడెం ,మార్చి 19 ,ప్రజా జ్యోతి:**నడిగూడెం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు ఏపీఎం రామలక్ష్మి అధ్యక్షతన మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు, వివో, వివోఏ లతో బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్ఐ అజయ్ కుమార్ మహిళా సమాఖ్య సభ్యులకు మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ఆధారిత అక్రమ రవాణా వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సీసీ సాంబయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు కృషి చేస్తాం

## -సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు




**హుజూర్ నగర్ మార్చి 19 (ప్రజా జ్యోతి)**

మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు కృషి చేస్తాం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు నాటిసాయుధ పోరాటంలో 11 సంవత్సరాలకే భూమి,భూక్తి,విముక్తి కోసం ఉన్నత కుటుంబంలో పుట్టి భూస్వామ పేదల పక్షాన అడవిలోకి వెళ్లిన నేత అన్నారు. నడుసారా ఉద్యమానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. వారి ఆశయాలు సాధించేందుకు ప్రతి కార్యకర్త ఈసందర్భంగా ప్రతిజ్ఞ బోనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డిజిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను,తంగెళ్ల వెంకట చంద్ర,తుమ్మకొమ్మ యెనా,పాశం వెంకటనారాయణ,తురక వీరయ్య,చిన్న%శీ% వీరమల్లు,రేపాకుల మురళి,శీల%శీ% వెంకన్న,ఎలక సోమయ్యగౌడ్,నక్కనబోయిన సాంబయ్య,ముసిని శంభయ్యా పంగా వెంకటి,దుగ్గి వేణు, చింతకాయల మల్లయ్య,ఇంటి తిరుపయ్య,ఉపతల గోవిందు, దుగ్గి నవీన్ బత్తిని అక్కమ్మ,గుండు పాపమా తురక ముట్టమ్మ,బుద్ధి ప్రియాంక, దుగ్గి రేణుక శీలం సావిత్రి, ఝాన్సీ,గోనెల వెంకటమ్మ, చింతకాయల గురవమ్మ,పంగా లక్ష్మి,చింతకాయల లక్ష్మీనరసమ్మ, శీలం సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరు పేదలకు 1500.రూ,విలువగల రెండు లక్షల రూ,విలువగల రంజాన్ తోఫా నిత్యవసర సరుకులు పంపిణి

## ముఖ్య అతిధిగా పాల్గొన్న జాగృతి విద్యసంస్థల అధినేత సూర్యనారాయణ రెడ్డి













**భువనగిరి,మార్చ్ 19(ప్రజాజ్యోతి)**ఃపవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించు కుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుం బాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైద రాబాద్,వారి సౌజన్యంతో బుధవారం యాదాద్రి భువనగిరి,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ ల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని,ఇస్లాంపూర మసీదు వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాగృతి విద్య సంస్థ ల అధినేత డా,బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాల సంక్షేమాన్ని దృష్టియందుంచుకొని స్వచ్ఛందంగా నిత్యవసరాలు పంపిణీ చేస్తున్న ఇంతియాజ్ అహ్మద్, ఇస్తియాక్ అహ్మద్ ల సేవలను గుర్తించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.దీనికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం మైనార్టీ వెల్ఫేర్ సొసై టీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ.నిరుపేద ముస్లింలకు,అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏటా **మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరా బాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.** ప్రతి ఏటా లాగే ఈసారి కూడ మేరాజ్ గ్రూప్ వారి సౌజన్యంతో పట్టణంలోని పేద ముస్లిం కుటుంబాల కు ఒక్కొక్కరికి 1500 రూపాయల విలువ గల రెండు లక్షల రూపాయల విలువ గల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తమ పై ఎంతో నమ్మకంతో ప్రతి ఏటా భువనగిరి పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా నిత్యవసర సరుకులు అందజేస్తున్న మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ కు ఈ సందర్భంగా ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియక్ అహ్మద్ లు కృతజ్ఞతలు తెలిపారు.పవిత్ర రంజాన్ మాసంలో పేదలను గుర్తించి వారికీ తమకు తోచిన సహాయం అందించా లన్నదే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.ఇస్తియాక్ అహ్మద్,ఎండీ కామ్రాన్ హుస్సేన్ ఎండీ.మొఖ్తాఎండీ సలీం,సయ్యద్ షకీల్ ఖాజాపాషా,కాఏరా నాజ్ రిదా నాజ్,ఇమ్రాన్ ఖాన్ మొఖ్తార్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల సంబరాలు

## అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు




**కోదాడ టౌన్, మార్చి 19 (ప్రజా జ్యోతి):**బుధవారం కోదాడ పట్టణంలో మార్కెట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతబాబు మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా తమ జాతి వర్గీకరణ కోసం పోరాడుతున్నదని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, కార్యదర్శి స్వామి, నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు, కోదాడ పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని, వెంకటి, సోమపంగు శీను, కుడుముల కళ్యాణ్, చంటి,రాజా తదితరులు పాల్గొన్నారు.

# బీసీల 42 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేయాలి

## అసెంబ్లీలో బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించటం హర్షనీయం

**- బిసి జె ఏ సి నేతలు**

**మిర్యాలగూడ, మార్చి 19,( ప్రజాజ్యోతి ):** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన




హామీలను నెరవేర్చేందుకు అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింప చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు బీసీ సంఘాల జెఎసి నాయకులు. బుధవారం పట్టణంలోని బీసీ భవన్ లో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ పిసి ముసాయిదా బిల్లును పార్లమెంట్ చట్టసభలకు ఆమోదం కొరకు పంపడం హర్షనీయమన్నారు. పార్లమెంటు ఉపదేసభలు కూడా బీసీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలని కోరారు. న్యాయ పరిధిలో ఎటువంటి అవరోధాలు చి క్కులు లేకుండా బిసి బిల్లును చిత్తశుద్ధితో అమలు చేయాలని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం బీసీల పట్ల రిజర్వేషన్లను తప్పుదోవ పట్టిస్తే భవిష్యత్తులో బహుజన రాజ్యాధికారం కోసం పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కోలా సైదులు, పెద్ది శ్రీను, దాసరాజు జయరాజు, సత్యనారాయణ, లింగంపల్లి చిరంజీవి, మహేష్ గౌడ్, గంధం సైదులు ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట కాకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి కలెక్టర్ :ఇలా త్రిపాఠి

## ఆదర్శ రైతు కొనతం సత్తిరెడ్డి వ్యవసాయ క్షేత్రం సందర్శన

## బిందు సేద్యం ద్వారా వ్యవసాయం చేసే విధంగా రైతులు సమాయత్తం కావాలి



**చిట్యాల మార్చి 19(ప్రజా జ్యోతి)**ఃచిట్యాల పట్టణంలోని ఆదర్శ రైతు కొనతం సత్తిరెడ్డి వ్యవసాయ క్షేత్రం ను సందర్శించిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతు సాగు చేస్తున్నటువంటి పంటల వివరాలను నీటి వనరుల ంరక్షణరైతుతీసు కున్నటువంటి జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరము రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గడంతో వరి పంట వేసిన రైతులు ఇబ్బంది పడుతున్నారు దీనిని దృష్టిలో పెట్టుకుని వరి పంట కాకుండా ప్రత్యామ్నాయ తక్కువ నీటి వినియోగించుకునే మెట్ట పంటలను పండ్లు కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారించాలని తెలియజేయడం జరిగింది అదేవిధంగా నీటి వనరులను కాపాడుకోవడానికి ఫామ్ ఫాండ్స్ ఏర్పాటు చేసుకొని సూక్ష్మ,బిందు సేద్యం ద్వారా పంటలను సాగు చేసుకునే విధంగా రైతులు సమాయత్తం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,ఉపతహసిల్దార్ విజయ, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు,అర్ ఐ జానీ షరీఫ్,ఏపీఓ శ్రీలత,హార్టికల్చర్ అధికారి శ్వేత కృష్ణకుమారి మనిషా వాసుదేవ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 30 సంవత్సరాల కృషి ఫలించింది జయహెూ మందకృష్ణ మాదిగ

**మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ మునగాల మండలనాయకులు**



**మునగాల: మార్చి 19( ప్రజా జ్యోతి):** ఎస్సీవర్గీకరణ బిల్లు అసెంబ్లీలో మంగళవారం చట్టం చేసినసందర్భంగా బుధవారం మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ %ు%ఎం.ఎస్. పి.మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,లంజపల్లి శ్రీనుమాదిగ,ల ఆధ్వర్యంలో డప్పులతో ర్యాలీ నిర్వహించి, అనంతరంగౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగలి చిత్రపటానికి పాలాభిషేకం మాదిగ అమరవీరులకుఘనంగా నివాళులుఅర్పిస్తూ,టపాకాయలు పేల్చి స్వీట్లు పంచడం జరిగింది.ఈసందర్భంగా వర్గీకరణచట్టం అసెంబ్లీలోఆమోదించబడిన సందర్భంగా సంబరాలు చేసుకున్న అనంతరం ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా, ఎం.ఎస్.పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,లు మాట్లాడుతూ, మాదిగల మండే గుండె చప్పుడు గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడిరాష్ట్రంలో గడచిన 30 సంవత్సరాలుగా ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఇట్టి పోరాటంలో ఎన్నో అవమానాలు ఎన్నో ఆటుపోట్లు ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని గమ్యాన్ని ముద్దాడని అంతేకాకుండా,ఈఉద్యమంలో అమరులు అయినా మాదిగ అమరవీరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామనితెలిపారు. అంతేకాకుండా ఒక జాతి ఉద్యమమే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రకుల మైనార్టీ సబ్బండ వర్గాల కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నాడని అందుకు ఉదాహరణ వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం రేషన్ బియ్యం కోట పెంపుదల కోసం వృద్ధుల వితంతుల పెన్షన్ల కోసం పోరాటం చేసి విజయాలు సాధించిన చరిత్ర గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ కి ఘనత తక్కుతుందని వారుతెలిపారు,అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రంలో గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారులందరినీ ఏకం చేసి ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కొట్లాడి ఆపరేషన్లు చేయించడం జరిగిందని దానికి స్ఫూర్తి ఆరోగ్య శ్రీ పథకం అని ఆనాటి ముఖ్యమంత్రి నిండు శాసనసభలో తెలపడం మాదిగ జాతికే గర్వకారణం అని ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసిన ఘనత గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి దక్కుతుందన్నారు గడిచిన 30 సంవత్సరాల కల నెరవేరిన సందర్భంగా మండలో ఉన్న గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచ కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవాలని వారుపిలుపునిచ్చారు, ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ,ఎం.ఎస్.పి. మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ,మాజీ మండలఉపాధ్యక్షులుములుగూరి వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ రేపాల గ్రామశాఖఅధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ సీతానగరం గ్రామశాఖఅధ్యక్షులు పుల్లూరి వెంకటేశ్వర్లు,కలకోవ గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ కోశాధికారి పాతకోట్ల విక్రమ్,చిర్రా వివేక్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్గొండ మార్చి 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రోడ్డు ప్రమాదాల నివారణకు మిషన్ త్రిబుల్ ఆర్ (రోడ్డు సేఫ్టీ,రోడ్డు రూల్స్,రోడ్డు రెస్పాన్సుబులిటీ) కార్యక్రమం ద్వారా వేములపల్లి మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా,రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు. ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని, ఏదైనా కార్యక్రమానికి వెళ్ళాలంటే ముందుగానే బయలుదేరడం మంచిది అన్నారు. వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కావలసిన తగు చూచనల పైన గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని




అన్నారు. ప్రతి గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు ప్రమాదాలకు గల కారణాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం ప్రమాదాలు గురైనప్పుడు సి.పి.ఆర్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర రాజు, సీఐ పి యన్ డి ప్రసాద్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య ,డి.టి.ఆర్సి ఇంచార్జ్ రిటైర్డ్ సీఐ అంజయ్య,పోలీసు కళా బృందం,స్థానిక పెద్దలు, 300 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

**పెన్ పహాడ్, మార్చి 19(ప్రజా జ్యోతి):** గ్రామస్తులకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించేందుకు యడవల్లి సంజీవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సువెన్ ఫార్మా కంపెనీ సహకారంతో ప్యూరి ఫైడ్ నీటి కోసం ప్లాంట్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , యడవల్లి సంజీవరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు యడవెల్లి అఖిల్ రెడ్డి, సూర్యాపేట సువేన్ ఫార్మా కంపెనీ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఎం. రమేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో బుధవారం వాటర్‌ఫిల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 10 లక్షల వ్యయం తో సువెన్ ఫార్మా కంపెనీ సహకారంతో యడవల్లి సంజీవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే 10 లోపు పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని గంటకు రెండు వేల లీటర్ల కెపాసిటీతో నిర్మిస్తున్నామని ఉచిత స్వచ్ఛమైన త్రాగునీటిని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. స్థలదాత సత్యంని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రం అమృతా రెడ్డి, రేణబోతు శ్రీనివాస్ రెడ్డి , సూది రెడ్డి సత్యనారాయణ రెడ్డి, పిచ్చయ్య, శ్రీధర్ రెడ్డి,మేకపోతుల సుందర్, సలీం,యాదగిరి, సురేష్,వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం

**సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం**



**మల్లేపల్లి, మార్చి 19,( ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ పిలుపుమేరకు దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ఆదేశానుసారం అసెంబ్లీ లో బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్ చిత్రపటాలకు మల్లేపల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఏళ్లుగా నిరీక్షిస్తున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాల్లో 42శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చరిత్రాత్మకమని చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోలిడార్ తెలంగాణ బధిరుల పాఠశాలలో అన్నదానం

**కొండమల్లేపల్లి,మార్చి 19,(ప్రజాజ్యోతి):** అర్హటిక్ యోగ వ్యవస్థాపకులు,ఆధునిక ప్రాణిక్ హీలింగ్ వ్యవస్థాపకులు మాస్టర్ చోవా కోక్స్యూయ్ మహా సమాధి రోజు సందర్భంగా గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ సోలిడార్ బధిరుల ఆశ్రమ పాఠశాలలో పళ్ళు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ చోవాకోక్స్యూయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచానికి అందించిన యోగ, ప్రాణిక్ హీలింగ్ యొక్క గొప్పతనాన్ని వివరించారు .పట్టణానికి చెందిన విజమూరి సత్యనారాయణ అన్నదాన కార్యక్రమానికి సహకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి పరివార్ కొండమల్లేపల్లి శక్తిపీఠం నిర్వాహకులు విజమూరు చంద్రమౌళి, డాక్టర్ చెన్నుపాటి శ్రీహరి గోపాల చారి ఏరుకొండ రాము ,బచ్చు వెంకటేశ్వర్లు, ధనమ్మ, పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్, ఉపాధ్యాయులు సురేష్, చంద్రయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మునగాల మార్చి 19 ప్రజా జ్యోతి)**



మునగాల మండలంలో తాడ్వాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.రేపు దశ దిన కర్మ సందర్భంగా తాడ్వాయి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మృతుడి కుమారుడు, జిల్లేపల్లి పిచ్చయ్య కు 35,100 /రూపాయలు,అధేవిధంగా మృతుడు కుమార్తె రమ్యా తో పాటు చదువుకున్న విద్యార్థులు 15000/రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాతంగి వెంకటేశ్వర్లు,మచ్చ శంకర్,జిల్లేపల్లి సుమన్, శ్రీనివాస్,సోమపంగు గోపి,ఆలేటి మహేష్,కోట సైదిబాబు,జిల్లేపల్లి ముత్తయ్య,జిల్లేపల్లి గోపి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నసంతర్పణ కార్యక్రమం

## అన్న సందర్భంగా చేస్తున్న నిర్వాహకులు



**ఆలేరు, మార్చి 19(ప్రజా జ్యోతి):** బుధవారం పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో బుధవారం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ నిర్మాణ కమిటీ చైర్మన్ మొరిగాడి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నసంతర్పణ: కార్యక్రమాన్ని పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, కేంగార్ల కుమార్, సీసా ప్రవీణ్, పాశికంటి శ్రీనివాస్, ఆలేటి అజయ్, బోడపట్ల రాజశేఖర్, నారా నవీన్, చిన్నం రాజు, జింకల భరత్ యాదవ్, బండ శ్రీనివాస్, జల్లి నర్సిములు, జల్లి శ్రీకాంత్, చీమ్మి రాజకుమార్, ఎలుగాల సాయి, రేగేటి నగేష్, భైరపాక నరేష్, పత్తి విష్ణువర్ధన్, ఎస్.కే. మహిమూద్, బాల్దే చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రసాదం స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

# మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సహకారంతో మార్కెట్ అభివృద్ధికి కృషి చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్



**కోదాడ టౌన్ ,మార్చి 19 (ప్రజాజ్యోతి):**కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం కాలనీలో బుధవారం కోదాడ వ్యవసాయం మార్కెట్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సూచనలు సలహాలు సహకారం తో మార్కెట్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు.వ్యవసాయ మార్కెట్ ద్వారా నియోజకవర్గంలో ఉన్న మండల లో మండలానికి ఒక రోజు చొప్పున పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు పశువులకు పరీక్షలు చేయించి సంబంధిత డాక్టర్ ల తో చేయించి కావలసిన మందులు రైతులకు అందిస్తున్నామన్నారు రైతులు వ్యాపారస్తులు నేరుగా పశువుల సంతలోనే అమ్మకాలు కొనుగోలు వ్యాపారాలు చేసుకోవాలన్నారు అందరూ సహకరిస్తే సంతకు పూర్వం వస్తుందని సంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బషీర్ మెంబెర్స్ మల్లు వెంకట్ రెడ్డి రాపాలి శ్రీను గ్రేడ్ వన్ రాహుల్ నాయకులు సైదాబాబు డాక్టర్ పెంటయ్య పాల్గొన్నారు.

# హింగ్లా మాత ఆలయ నిర్మాణానికి రెండు లక్షల తొమ్మిది రూపాయలు విరాళం



**కొండ మల్లెపల్లి, మార్చి 19,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని కొర్ర తండ గ్రామపంచాయతీలో కొలువుదీరుతున్న హింగ్లా మాత ఆలయ నిర్మాణానికి తన వంతు కృషిగా రెండు లక్షల తొమ్మిది రూపాయలు(2,00,009/-) విరాళం ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్. వీరాళం ప్రకటించిన రమేష్ నాయక్కు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ హింగ్ల మాత కరుణ కటాక్షాలు నియోజక ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. హింగ్ల మాత చాలా శక్తివంతమైన దేవత అని మాన నల్గొండ జిల్లాలో ఎక్కడ లేని విధంగా కొర్ర తండలో హింగ్ల మాత గుడి నిర్మించడం చాలా సంతోషకరమని అన్నారు. అదేవిధంగా హింగ్ల మాత ఆశీస్సులు దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై అదేవిధంగా కొర్ర తండా ప్రజలపై ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడి బావోజీ ఖంద్య నాయక్,గోపాల్ నాయక్, పూజారిలు లక్కీరామ్, తుల్సిరామ్,తండా పెద్దలు బాగుడు, కొమ్మ, ఛత్రియ, నామ,మొత్యతనేశా,నాను, శంకర్,హేతిరాం,గొర్య, తండా మాజీ సర్పంచ్ లచ్చిరాం,యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగరాజ్ నాయక్,యువ నాయకులు చైతన్య నాయక్,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశల పై నీళ్లు చల్లిన రాష్ట్ర.. బడ్జెట్

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి, మార్చి 19,(ప్రజా జ్యోతి):**శాసన సభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజల ఆశల పై నీళ్లు చెల్లినట్లు గా ఉందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఎద్దేవా చేశారు. బుధవారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పడిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో పూర్తి చేస్తానని చెప్పిన ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి రూ.2500 ఆర్థిక సహాయం, ఆసరా పెన్షన్ రూ.4000 గురించి కాని కళ్యాణ్ లక్ష్మి లో తులం బంగారం స్కీమ్ లాంటి పథకాల అమలుకు సరిపడా నిధులుకేటాయించ లేదని  అన్నారు.విద్య,వైద్య రంగాలకు కూడా సరిపడా నిధులు కేటాయించ లేదని అన్నారు. ఇది ప్రజల ఆశలను నీరు గార్చే బడ్జెట్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు,గోపగాని రమేష్, ఉప్పుల నాగమల్లు, వెంకటేష్, సాయికిరణ్, కొండగడుపుల వెంకటేష్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం



**కోదాడ టౌన్, మార్చి 9(ప్రజాజ్యోతి):**
సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ బిల్లును ఆమోదించడం పట్ల టి ఎమ్మార్పీఎస్ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు తెలిపారు. బుధవారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లో గల అంబేద్కర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకుని బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలు చేసామని సాధించిన ఈ వర్గీకరణ జాతి కోసం అమరులైన అమరవీరులకు అంకితం చేస్తున్నామన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన మొదటి శాసనసభ సమావేశాల్లోనే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసి వర్గీకరణకు బాటలు వేశారని గుర్తు చేశారు. అసెంబ్లీలో బిల్లు పాస్ కావడానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ల సుందర్ బాబు, మాజీ కౌన్సిలర్ లలిత, కర్ల కాంతారావు, గంధం రంగయ్య, కలకొండ ఆదినారాయణ, కందుల శ్రీను, వంశీ,వేణు,హుస్సేన్, వెంకట్, రామారావు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత,విద్యార్థులు డ్రగ్స్, గంజాయి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి:ఎస్సై రామ్మూర్తి




**కొండమల్లేపల్లి,మర్చి19,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ ) సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న షహిద్ భగత్ సింగ్ స్మరక యువజన ఉత్సవాల పోస్టర్ ను కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి ఆవిష్కరించారు.అనంతరం ఎస్సై రామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు,యువత డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలునిచ్చారు. డ్రగ్స్,గంజాయి నిర్మూలన కోసం కృషి చేయడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అన్నారు. నేటి యువత లో కొద్దిమంది చెడు వ్యసనాలకు అలవాటుపడి వారి జీవితలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. దేశంకోసం ప్రాణర్పణ చేసిన భగత్ సింగ్ స్ఫూర్తి తో యువజన ఉత్సవాలను నిర్వహించడం ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ సంఘాలు "సే నో టూ డ్రగ్స్" నినాదంతో క్యాంపెయిన్ నిర్వహిస్తుండటం జరుగుతుంది. సామ్రాజ్యవాదులు, బ్రిటిష్ తెల్లదొరలు భారత దేశ ఖనిజాలు, సంపదను దోపిడి చేస్తుంటే దానికి వ్యతిరేకంగా మొదటి సారిగా పోరాడిన వ్యక్తులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ముఖ్యంగా భారత దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ 23 సంవత్సరంలోనే తన ప్రాణాలను దేశం కోసం త్యాగం చేశారు భారతదేశ సంపద దేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడికి దక్కాలని బ్రిటిష్ వారి దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేసినారు. కాబట్టి ప్రతి ఒక్కరికి దేశ సంపద అందాలి అంటే యువత భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ పాలకుల మీద తిరగబడ్డ వలసిన అవసరం ఉంది. నేటి యువతకు నేటి విద్యార్థులకు అతను దిక్సూచి అని కొనియాడారు. భగత్ సింగ్ కేవలం ఒక వీరుడుగా మాత్రమే అందరికి తెలుసు కానీ నీ అతనొక అధ్యయనశీలి,అతను ఒక రచయిత, ఆయన రాసిన రచనలు వ్యాసాలు చూస్తే అప్పటికి భారతానికే కాకుండా ఇప్పుడు మన దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు ఆయన వ్యాసాలలో ఒక దిశానిర్దేశం దొరుకుతుంది అని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే, ఆయన రాసిన మత ఘర్షణలు వాటి నివారణ, అంటరానితనం అనే వ్యాసాలలో దేశ ప్రజలు ఎలా మెలగాలో వివరించారు. భగత్ సింగ్ అతను జైలు నుండి, పంజాబ్ విద్యార్థి మహాసభలకు పంపిన సందేశం, దేశం పట్ల రాజకీయాల పట్ల ఎలా ప్రవర్తించాలో రాశారు. కాబట్టి విద్యార్థి లోకమంతా భగత్ సింగ్ స్ఫూర్తి తీసుకుని చదవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి జిల్లాలో భగత్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ నాయకులు ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జెల్లెల ఇద్ది రాములు బుడిగ వెంకటేష్, పొట్ల రాకేష్, దున్న రవి, రామావత్ రాజేష్,ఉప్పల గణేష్, లతా నియల్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



**మఠంపల్లి మార్చి 19 ప్రజా జ్యోతి**
మఠంపల్లి మండలంలోని మట్టపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ బుధవారం మట్టపల్లిలోని లక్ష్మీ నరసింహ స్వామిని మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ తేజస్ కుటుంబ సభ్యులతో దర్శనానికి రాగా దేవాలయ చైర్మన్ ఈవోలు జిల్లా కలెక్టర్ని వారి కుటుంబ సభ్యులను స్వాగతం పలికారు.లక్ష్మీ నరసింహ స్వామి వారిని కలెక్టర్ కుటుంబ సమేతంగా తేజస్ దర్శించుకున్నారు.అనంతరం వేదమంత్రాలతో దేవాలయ అర్చకులు ఆశీర్వచనం చేసి,శేష వస్త్రాలు ఇచ్చి,తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ ఒదర్భంగా దేవాలయ పూజారులు ఫణి భూషణచార్యులు,పద్మనాభచార్యులు దేవాలయం యొక్క విశిష్టత,చరిత్రను ఇక్కడ జరిగే పండుగలను,పూజలను,దేవాలయం యొక్క విశిష్టతను,కలెక్టర్ కుటుంబ సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణానది ఒడ్డున శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం చాలా బాగుందని ఆహ్లాద వాతావరణంలో కుటుంబ సమేతంగా తల్లిదండ్రులతో కలిసి దర్శించుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ విజయ్ కుమార్,మట్టపల్లి రావు,ఆర్డీవో శ్రీనివాసులు,సిఐ చరమందరాజు,ఆలయ ఈవో నవీన్,ఎమ్మార్వో లావూరి మంగ,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కు అసెంబ్లీ లో ఆమోదం పొందడం మాదిగల పోరాట విజయం

## - మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**ఆత్మకూర్ ఎం మార్చ్ 19(ప్రజా జ్యోతి)**
ఆత్మకూర్ ఎం మండల కేంద్రం లో భువనగిరి – మోత్కూర్ ప్రదాన రహదారి వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో వర్గీకరణ సాధకుడు 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట యోధుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం, స్వీట్ల పంపిణి సంబరాల కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం గత 30 సంవత్సరాలుగా మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ సాధించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయడం గర్వించదగ్గదని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులుమండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ,మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగమండల నాయకులు గురుకు యాదగిరి మాదిగగంధమల్ల శివశంకర్ మాదిగ గజ్జెల్లి పవన్ మాదిగ గంధమల్ల గణేష్ మాదిగ దుర్గ ప్రసాద్ మాదిగతదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నుల పంపిణీ




**పెన్ పహడ్ మండలం మార్చి 19 (ప్రజాజ్యోతి):**
మండల పరిధిలోని చీదెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన నూతన ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గండు సతీష్ గౌడ్, విలాసకవి సాయిరాజ్, గుడు పూరి రామ ఆంజనేయులు, సొంత గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అందరికీ పరీక్ష ప్యాడ్లు పెన్నులు బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు మంచిగా వ్రాసి ఉత్తీర్ణులై పై చదువులకు వెళ్లాలని, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. కార్యక్రమం పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘ ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి



**దాడ టౌన్ ,మార్చి 19 (ప్రజాజ్యోతి):**
సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఓరుగంటి విజయలక్ష్మి పాండును నియమించినట్లు జిల్లా మహిళా సంఘ అధ్యక్షురాలు గరిణే ఉమామహేశ్వరి శ్రీధర్ తెలిపారు బుధవారం పట్టణంలోని కె ఎస్ అపార్ట్మెంట్లో ఏర్పాటుచేసిన సమావేశంలో విజయలక్ష్మి నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందుండేందుకు కృషి చేయాలన్నారు సేవారంగం, రాజకీయ రంగాలలో సైతం వైశ్య మహిళలు ముందుండాలని సూచించారు. తెలుగు విశ్వవిద్యాలయం పేరుకు పొట్టి శ్రీరాములు పేరును తిరిగి ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆంధ్రకు సంబంధించిన నాయకుల విగ్రహాలు, పేర్లతో ఉన్న వాటిని తొలగించకుండా తెలుగు విశ్వవిద్యాలయానికి గల పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆర్యవైశ్య జాతిని అవమానించడమేనన్నారు. తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునసమీక్షించుకొని పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులను పట్టణానికి చెందిన పలువురు శాలువాలతో బొకేలతో సన్మానించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగు బండి రమాదేవి, డోగుపర్తి హైమావతి, అత్తులూరి శ్రీదేవి, అర్వపల్లి పద్మావతి ,ఆధారపు పద్మావతి, కామిశెట్టి శోభారాణి, భార్గవి, రాజేశ్వరి, రమా, విజయలక్ష్మి ,స్వాతి ,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# పదిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

**-పదిపై ప్రత్యేక దృష్టి -ఇప్పటికే పూర్తయిన సిలబస్**

**-ఉదయం, సాయంత్రం వేళలో ప్రత్యేక తరగతులు**

**నిడమనూరు,మార్చి19(ప్రజాజ్యోతి):** పదోతరగతి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారు.మార్చి21 నుంచి పదోతరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమై ఏప్రిల్ 04వరకు కొనసాగునున్న నేపథ్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు కస్తూర్బీ గాంధీ బాలికల విద్యాలయంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు నిమ్నగ్నమై య్యరు. పదోతరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటికే ఉపాధ్యాయులు నిమగ్నమైయ్యారు. మండల పరిధిలోని 10 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. గత ఏడాది 428మందికి పైగా విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయగా 98శాతం ఉత్తీర్ణులైయ్యారు. ఈ ఏడాది 384 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు.



**-ప్రత్యేక తరగతులు నిర్వహణ..**

పదవతరగతి విద్యార్థులకు ఉదయం 8:45 గంటల నుంచి 9:45 వరకు సాయంత్రం 4:45 గంటల నుంచి 5:45 వరకు ఉపాధ్యాయులు ప్రత్యేక నిర్వహిస్తున్నారు. తమ రెగ్యులర్ విధులతో పాటు ఉపాధ్యాయులు వంతుల వారీగా అదనపు బాధ్యతలు సైతం నిర్వహిస్తున్నారు. ఒక్కోరోజు ఒక్కో సబ్జెక్టును చదివిస్తున్నారు. పిల్లల స్థాయిని బట్టి గ్రేడులుగా విభజించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు అర్థ మైయ్యేలా సరళమైన విధానంలో బోధన చేస్తున్నారు. అనంతరం వాటిపై పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే అన్ని సబ్జెక్టుల్లో సిలబస్ పూర్తి చేసి మరోసారి రివిజన్ చేస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. గణితం, భౌతికశాస్త్రంలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు డిజిటల్ తరగ తులు నిర్వహిస్తున్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించాలంటే తల్లిదండ్రులు కూడా ఇంటి వద్ద విద్యార్థులను చదివించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

**-ఈ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది....పావని, కేజీబివి, నిడమనూరు**

ప్రత్యేక తరగతులతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఉదయం సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులతో పట్టు సాధించాం. ప్రతి రోజు పరీక్షలు నిర్వహిస్తుండదంతో మాకు మంచి గ్రేడు మార్కులు వస్తాయని నమ్మకం ఉంది.

**తల్లిదండ్రులు సహకరించాలి: నిడమనూరు,మండల విద్యాధికారి లావూరి వెంకన్న నాయక్**



వందశాతం ఉత్తీర్ణత సాధించాలంటే ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రులు ఇంటి వద్ద కూడా విద్యార్థులు చదివేలా ప్రోత్సహించాలి. జనవరిలోనే సిలబస్ పూర్తి చేశాం. ప్రతి రోజు రివిజన్ చేస్తూ వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు.

# సీపీఎం ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజాపోరు..



**నిడమనూరు,మార్చి19 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో నెలకొన్న ప్రజాసమస్యలను గుర్తించి పరిష్కారించడానికే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాల్లో ప్రజాపోరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను అన్నారు. బుధవారం మండలంలోని వేంపాడు గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీను మాట్లాడుతూ.. వేంపాడు నుంచి గగినపల్లివారిగూడెం గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టు అధ్వానంగా మారిందని, వర్షాకాలంలో రెండు గ్రామాలకు రాకపోకలు అంతరాయం కలగడంతో పాటుగా పంటలు నీట మునిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, నూతన కల్వర్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఐదు ఏళ్లుగా పాఠశాల భవనం నిర్మాణం కొనసాగుతుందని, పాఠశాల భవనం నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. త్రిపురారం మండలంలోని దుగ్గిపల్లి వరకు రోడ్డు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మలికంటి చంద్ర శేఖర్, వెంపటి మహేష్, నడ్డి నాగరాజు, కూడలి నాగరాజు, యాదయ్య, ప్రసాద్ ,తదితరులు ,పాల్గొన్నారు.

# మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

**భార్య, ఆమె బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతుడి తండ్రి ఫిర్యాదు**



**మిర్యాలగూడ, మార్చి 19,( ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో మనస్పర్థలతో మూడవత్ నాగు (35) ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన బుధవారం వెలుగు చూసింది. టూ టౌన్ సిఐపి నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం మూడవత్ నాగు, అతని భార్య ప్రియా కి మధ్య మనస్పర్థలతో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కూతురుని ట్యూషన్ నుండి ప్రియా తీసుకురాగా, అప్పటివరకు ఇంట్లో నే ఉన్న నాగు నాయక్ బెడ్ రూమ్ లోకి వెళ్లి, చీరతో ఉరి పెట్టుకోగా, గమనించిన భార్యప్రియ కేకలు వేయడంతో పక్కింటి వారు అక్కడికి చేరుకున్నారని, వారి సహాయంతో తలుపు పగలగొట్టి వర్షిత ఆస్పత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారని తెలిపారు. కాగా తన కుమారుడి మృతిపై అనుమానాలు ఉన్నాయని, అతని మృతికి భార్య ప్రియ, ఆమె అక్క విజయ, బావ సైదాలపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతుని తండ్రి పంతులు టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగార్జున తెలిపారు.

## కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది రైతులను బలి పశువులను చేస్తుంది

**పాలక వీడు,మార్చి 19 (ప్రజా జ్యోతి):**



సూర్యాపేట జిల్లా పాలక వీడు మండల కేంద్రంలో షేక్ మహబూబ్ అలీ బుధవారం మీడియా తో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వానికి వాటర్ మేనేజ్మెంట్ తెలియక ,రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేసీఆర్ హయం లో మిషన్ కాకతీయ ద్వారా చెరువులు నింపారు అని, కాంగ్రెస్ పాలనలో ఆయకట్టు కింద ఉన్న పొలాలు కూడా ఎండిపోతున్నాయి దీనికి కారణం అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వమేనని దుయ్యబట్టారు.మార్చి లోనే ఇలా ఉంటే ఏప్రిల్ మే లో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయుడు 10వేల క్యూసెక్కుల నీళ్లు ఎత్తుకుపోతుంటే చూస్తూ ఊరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లనే రాష్ట్రంలో కరువు వచ్చిందని, హైదరాబాదులో రానున్న రోజుల్లో మంచి నీటి కష్టాలు తప్పవని ఆయన అన్నారు.కేసీఆర్ రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టించారు అని , కేసీఆర్ మీద కోపంతో ఆ నీళ్లు వాడుకోక పోవడం కరెక్ట్ కాదు అని ఇప్పటికైనా ఉన్న నీటి వనరులు వాడుకొని రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందించి పంటలు కాపాడాలని కోరారు. లేనిపక్షంలో రైతులకు న్యాయం జరిగే వరకూ రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## సునీతా విలియమ్స్ హార్దిక స్వాగతం.!

**భూదాన్ పోచంపల్లి, మార్చి 19**

**(ప్రజాజ్యోతి)**



రోదసీలో ధీర వ్యోమగామిగ వెళ్ళి
భారతా వనితైన
భాగ్యశాలి!
అంతరిక్షములోన అంతుపట్టని జ్ఞాన
సంపదన్ సాధించె
సాధ్వీమణీవి!
అవనీ తలానికి ఆనందమౌ రాక
జయహారతులు పట్టె
జగతియంత!
స్వాగతం స్వాగతం సంపన్న
హృదితోడ
ఆనందభాష్పాల హారతివగ...!

చుక్కల తోటలో చక్కగా తిరిగినా
మహిమాన్వితవు నీవు మహితకెపుడు!
అంతుచిక్కని ప్రశ్న చందమామ జిగిని
చేతజిక్కించుకొని చేరినావు!
నాస కేంద్రమునుంచి గగనాంతరములోకి
పరిశోధనలకు ఓ పక్షి వోలె...!
తొమ్మిది నెలలుగా తూర్పింటి వెలుగుతో
తొలిచూపు మీజాడ తోషమిచ్చె!

అల్పమౌ భుక్తితో యాత్ర సంయనశక్తి
సునితవిలియమ్సుకు సూక్తమవగ!
శూన్యంలో మీ చూపు సూక్ష్మాతి యుక్తిగా
సంచరించినశక్తి సత్తువంబు!
గీతయు గణపతి ఊతమై వెంటుండ
పట్టలేని సుఖము పరవశంగ!
చంద్రమండలినుంచి చందాన దిగిరాగ!
మాతృదేశము పైన మమత పెరుగు
తే.గీ!
ఓర్పు నేర్పుల జోహార్లు ధీరతకును
సాహసపు కృత్య తపసివి సత్య యుక్తి!
భక్తి శ్రద్ధెంచి ప్రతిభకు ప్రణతులిడుదు
స్వాగతముదేవి సునితమ్మ స్వాగతమ్ము!

**డా.పాండాల మహేశ్వర్**

**గోసుకొండ పోచంపల్లి యాదాద్రి భువనగిరి**

# బీసీ రాజ్యాధికారానికి ఇది తొలిమెట్టు

**బీసీ బిల్లు కలను సాకారం చేసిన సీఎంకు కృతజ్ఞతలు**

**చట్టబద్ధత కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలితమిళనాడు తరహా వ్యూహాన్ని అమలు చేయాలి**

**తెలంగాణ బీసీ రాష్ట్ర నాయకులు సిరికొండ శ్రీనివాస్**

**కోదాడ టౌన్, మార్చి 19 (ప్రజాజ్యోతి):** బీసీలకు విద్య, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా మని రాహుల్ గాంధీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్కు కట్టుబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అసెంబ్లీలో చట్టబద్ధం చేస్తూ తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ రాష్ట్ర నాయకులు సిరికొండ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కులగణన, బీసీలకు రా వాల్సిన ప్రయోజనాలపై 1950లో వేసిన కాకా కాలేల్కర్ కమిషన్ మొదలుకొని బీపీ మండల్ కమిషన్ వరకు బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్ల వాటాను తేల్చా లని సిఫార్సు చేసినప్పటికీ ఏ ప్రభుత్వమూ ముందుకు రాకపోవడం శోచనీయమన్నా రు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వే షన్లను అమలు చేయడానికి నిర్ణయించుకొ ని. అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షనీయమన్నారు. బీసీలు రాజ్యాధికారాని కి చేరువ కావడానికి ఈ నిర్ణయం మొదటి మెట్టులా భావించాలన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చేసి తదుపరి కార్యాచరణ కోసం కేంద్రానికి పంపి చేతులు దులుపుకు న్నట్లుగా కాకుండా, బీసీ బిల్లుకు చట్టబద్ధత రావాలంటే బిల్లును షెడ్యూల్ 9లో చేర్చాలి. ఆర్టికల్ 31 (సీ)



ప్రకారం రాష్ట్రపతి ఆమోద ముద్ర వేస్తేనే బిల్లు షెడ్యూల్ 9 లో చేరి చట్ట బద్ధత వస్తుందని ఆ దిశవైపుగా రాష్ట్ర ప్ర భుత్వం అన్ని పక్షాలను కలుపుకొని పోయి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. తమి ళనాడులో 69% రిజర్వేషన్లు అమలవుతు న్నాయని, అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత రిజర్వేషన్ బిల్లులో ఆక్షేపనలు లేకుండా అత్యంత పకడ్బందీగా బిల్లును రూపొందించడం వల్లే కేంద్రం ఆమోద ముద్ర వేయాల్సి వచ్చిందని, అదే తరహాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం కూడా బిల్లు ఆమోదం విషయంలో కేంద్ర ప్రభుత్వ పెద్దల పై ఒత్తిడి తేవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు, మహిళా బిల్లుకు ఆమోద ముద్ర వేసిన కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుకు కూడా ఆమోదం తెలుపుతుందనే విశ్వాసం తమకుందన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బీసీ కుల గణన చేయడం అభినందనీయం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**



**తుంగతుర్తి, మార్చి 19, (ప్రజా జ్యోతి )**ఎస్సీ వర్గీకరణ తో పాటు బీసీ కుల గణనను రాష్ట్ర శాసనసభ ఆమోదించడం అభినందనీయమని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ,బిసి కుల గణన చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు మాదిగ జాతి ఔన్నత్యాన్ని వివరిస్తూ సమాజానికి చేసిన మేలు వివరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్వహించడం వల్ల మాదిగ జాతి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు దిశా నిర్దేశం చేసిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి వర్గీకరణ కోసం కమిషన్ ప్రకటించిందని అన్నారు. దానితోపాటు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి త్వరితగతిన ఎస్సీ వర్గీకరణ చేసి రాష్ట్ర శాసన సభ చేత ఆమోదించడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన వల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలను ఏకతాటిపై తెచ్చి శాసనసభ ఆమోదించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామేలు నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం అసెంబ్లీలో తుంగతుర్తి వానిని వినిపిస్తున్నాడని అన్నారు. దీంతో నియోజకవర్గంలో సంవత్సర కాలంలో 1400 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి కోసం ఖర్చు చేశారని అన్నారు.రాష్ట్రంలో ఫాసిస్టు ప్రభుత్వం పోయి ప్రజా పాలన వచ్చిందని అన్నారు .అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాస్వామ్య బద్ధంగా బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్ గురించి ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు కూడా పట్టించుకోలేదని కేవలం ప్రజా ప్రభుత్వం పట్టించుకోవడంతో బీసీల కల సాకారమైందన్నారు. అంతేకాక దశాబ్దాల కాలంగా అన్ని రంగాల్లో మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడంతో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. బీసీ ఎస్సీ కులాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోటే సాధ్యమైతుందని అన్నారు.

# ఘనంగా కామ్రేడ్ మల్లు స్వరాజ్యం వర్ధంతి

**పాలకవీడు మార్చి 19 (ప్రజా జ్యోతి):**
బుధవారం పాలకవీడు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములను దొరలను గడగడలాడించిన వీర వనిత మల్లు స్వరాజ్యమని ఆయన కొనియాడారు. భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ ప్రజల పక్షాన సాయుధ పోరాటంలో అన్న భీమిరెడ్డి నరసింహారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ తను చిన్నతనంలోనే తుపాకీ పట్టి భూస్వామ్య దొరల గుండెల్లో నిదురించిన వీరనారి స్వరాజ్యం అని ఆయన కొనియాడారు. సాయిధ పోరాటంలోనే కాక 60 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలు ఉంటూ ఎమ్మెల్యేగా పనిచేసిన సందర్భంలో కానీ ఇతర సందర్భంలో గాని నిరంతరం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పేద ప్రజలను మహిళలను ఏకం చేసి ప్రజా సమస్యల కోసం పనిచేసిన యోధురాలని ఆయన కొనియాడారు. ఆమె ఆశయ సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేస్, నాయకులు నన్నే పంగ రమేష్, పలంగి కృష్ణ,పొదిలి సైదులు, కందగట్ల భానుమతి తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు బస్టాండ్‌లో మర్చిపోయిన సెల్‌ఫోన్ యజమానికి అప్పగింత

**యజమానికి సెల్ ఫోన్ అందజేస్తున్న బస్ కంట్రోలర్**



**ఆలేరు, మార్చి 19(ప్రజా జ్యోతి):** ఆలేరు పట్టణంలోని బస్టాండ్‌లో ఉప్పల్ డిపోకి చెందిన ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు తన సెల్‌ఫోన్‌ను మర్చిపోయి దిగిపోయారు. ప్రయాణికుడు మర్చిపోయిన ఫోన్‌ను ఆర్టీసీ కండక్టర్ మహేశ్వరి, డ్రైవర్ కరీం గుర్తించి బాధితుడికి తిరిగి అందజేశారు. ఆర్టీసీ కంట్రోలర్ సుదర్శన్ ఫోన్‌లో ఉన్న కాంటాక్ట్ నంబర్లను పరిశీలించి వీరస్వామిని సంప్రదించారు. అతను తన అన్నయ్య నర్సంపేటకు చెందిన వ్యక్తి అని గుర్తించి, సెల్‌ఫోన్‌ను అతని బావ అయిన ఆలేరు చెందిన శాతాని స్వామికి అప్పగించారు. బాధితుడు జూకంటి పౌలు, కంట్రోలర్ సుదర్శన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రయాణికుల సహాయానికి ఆర్టీసీ సిబ్బంది చూపిన బాధ్యతాయుతమైన ధోరణి ప్రశంసనీయమని స్థానికులు అభినందించారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు , ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం

**సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం**

**రాచకొండ భార్గవ్**




**చౌటుప్పల్ మార్చి 19 (ప్రజాజ్యోతి)**
బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాల్లో 42శాతానికి రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చరిత్రాత్మకమని చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ లో టీపీసీసీ పిలుపుమేరకు అసెంబ్లీ లో బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం తో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలీకి దిలీప్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు దొడ్డి శివశంకర్, చింతల రాజు ,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నెల్ల గణేష్,గట్టు సాయి సుందర్ యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి పబ్బతి వెంకటేశం, చింతల శివప్రసాద్ ,ఆవుల రాజు ,సామకూర మధు మున్సిపాలిటీ నాయకులు కేతరాజు శ్రీకాంత్,రాచకొండ ప్రవీణ్, సమీర్, ఐతరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పదవ విద్యార్థుల ఘనంగా వీడ్కోలు సమావేశం

**చిట్యాల మార్చి 19(ప్రజా జ్యోతి)**
చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరేళ్ల వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షా కేంద్రంలో ఏ విధంగా పరీక్షలు ఎలా రాయాలో మెలుకువలు చెబుతూ తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం గుండ్రంపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు పదవ తరగతి విద్యార్థుల విద్యార్థులకు 5000 రూపాయలు విలువచేసే పరీక్షా సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసులు,ఎం అండాలు,పి వెంకట్రావు,అబ్బుల్ షరీఫ్,వి పద్మ, జి రామ్ రెడ్డి,ఎస్ వెంకటరమణ,వై నరసింహ,పి రేణుక విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

**చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో**
చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు నిర్వహించడం




జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి మాధవి మాట్లాడుతూ పాఠశాల నుండి అనేకమంది విద్యార్థులు ఇక్కడ విద్య ను అభ్యసించి తెలంగాణ రాష్ట్రంలో గొప్ప రాజకీయ నాయకులు వివిధ ప్రభుత్వ శాఖలను ఉన్నతాధికారులుగా వివిధ పదవులు అలంకరించిన చరిత్ర కలిగిన పాఠశాలను ఇప్పుడు పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో మంచి స్థానాల్లో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకంగా దరఖాస్తులు అందించాలి-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిడమనూరు, మార్చి 19(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బుధవారం త్రిపురారం మండల కేంద్రంలో అకస్మికంగా పర్యటించి పలు ప్రభుత్వ కార్యాలయాను తనిఖీ చేశారు. కంపాసాగర్ గ్రామ పరిధిలోని కస్తూర్భ గాంధీ బాలికల పాఠశాలకు వెళ్లి వంట సరుకులు, పాఠశాల పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా విద్యార్థులకు సైన్స్ లో పాఠాలు బోధించి ప్రశ్నలు అడిగి జవాబు రాబట్టారు. బట్టీ చదువులు కాకుండా సబ్జెక్టును అర్థం చేసుకోవాలన్నారు. పరిశుభ్రత పాటించాలన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రీయ ఎలా జరుగుతుంది అని తహసీల్దార్ ను అడిగి తెలుసుకొని రికార్డులు సక్రమంగా ఉండాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. మందులు ఏమైనా కోరత ఉన్నాయా.. సిబ్బంది సమయ పాలన పాటిస్తున్నారా అని ఆరా తీశారు. ఆస్పత్రి భవనం అక్కడ అక్కడ పెచ్చులు ఊడుతున్నాయని డాక్టర్ శంకర్ నాయక్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ విజయ కుమారి, డాక్టర్ శంకర్ నాయక్, విజయ లక్ష్మీ, ఆర్ఐ సైదులు, త్రిపురారం కార్యదర్శి కొడిరెక్క రాజేంద్ర కుమార్, తదితరులు, పాల్గోన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

**తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ఆదర్శనీయం**

**అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల ఉపేందర్**

**పాలక వీడు, మార్చి 19(ప్రజా జ్యోతి):**
తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమని ఎంపీటీసీల ఫోరమ్ మాజీ జిల్లా కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మీసాల ఉపేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ ఉపసంఘం చైర్మన్ తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సకాలంలో శమీమ్ అక్తర్ తో నివేదిక పూర్తి చేయించి, ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా



ప్రభుత్వానికి అందించేలా కృషి చేశారని,అసెంబ్లీలో బిల్లు ఆమోదం చేయించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి,మంత్రుల పట్టుదల గొప్పదని, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంలో కీలకంగా వ్యవహరించిన రేవంత్ రెడ్డికి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇతర మంత్రులు అన్ని రాజకీయ పార్టీలు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చాలా గొప్పదని మా దళిత జాతికి మొదటి నుండి నిలిచారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం దాదాపు 30 ఏళ్లుగా దళిత జాతి ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో దళితులు పోరాటం చేశారని ఈ పోరాటంలో అనేక కుటుంబాలు త్యాగాలు చేశారని గుర్తుచేశారు. దశాబ్దాలుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి తెలంగాణ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని,బిల్లు ఆమోదం తో దళితుల చిరకాల వాంఛ నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు .ఈ బిల్లుతో దళితులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని, ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో హామీ ఇచ్చారని తెలిపారు. అంతేకాకుండా దళితుల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ దౌర్జన్యం నశించాలి

**రామన్నపేట మార్చి 19 ప్రజా జ్యోతి**




ఈరోజు ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను హామీలను అమలు చేయకుండా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రధాన ప్రతిపక్షం పై దిగజారుడు మాటలు మాట్లాడుకుంటూ ప్రతిపక్ష నేతలపై కేసులు నమోదు చేసుకుంటూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను అవహేళన చేసుకుంటూ అసభ్య పదజాలంతో మాట్లాడడం మంచి పద్ధతి కాదు అని టిఆర్ఎస్వి కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా రామన్నపేట మండలంలోని పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి రామన్నపేట పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగింది అరెస్టు అయిన వారు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,గోరిగే నరసింహ, కొమ్మయ్య గూడెం, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, బుర్ర శ్రీశైలం మోటి నరేష్ ,గుజ్జల సంజీవరెడ్డి ,యూత్ అధ్యక్షులు ,నల్ల సైదులు అంబాల అశోక్ ,పండుగ వెంకన్న ,నరసింహ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# సూర్యాపేటలో జరిగే కేటీఆర్ సన్నాక సమావేశాన్ని విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్**



**పాలకవీడు, మార్చి 19 (ప్రజా జ్యోతి)**
సూర్యాపేటలో జరిగి కేటీఆర్ సన్నాక సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. బుధవారం పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులపై బురద చల్లుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక కొంతమంది బడా నాయకుల కాంట్రాక్టర్లకు మేలు జరుగుతుంది తప్ప సామాన్య ప్రజలకు ఒరిగేది ఏమీ లేకుండా పోయిందని అన్నారు. తెలంగాణ ప్రజల డబ్బును పక్క రాష్ట్రాలలో ఎన్నికలకు పంచడానికి ఢిల్లీ పెద్దలకు డబ్బుల మూటలు తీసుకుపోవడానికి ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటీ పడుతున్నారు. ఈ విషయాల గురించి మాట్లాడడానికి నేడు ఉదయం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూర్యాపేట జిల్లాకు వస్తున్నారు కావున జిల్లాలోని అన్ని మండలాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. మన పాలకీడు మండలం నుండి కూడా ఎక్కువమంది ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో లక్ష్మి నారాయణ ,గోవర్ధన్ రెడ్డి వీరబాబు కరుణాకర్ పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

**జూదం ఆడితే ఎంతటి వారినైనా ఉపేక్షించం.**

**మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్**

**మునగాల మార్చి 19 (ప్రజా జ్యోతి):**
మునగాల మండలం బరాకత్ గూడెం గ్రామంలో బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో నూకమళ్ళ ముత్తయ్య ఇంటి ఆవరణలో వేప చెట్టు కింద నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లుగా నమ్మదగిన సమాచారం రాగా ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బంది నూకమళ్ళ ముత్తయ్య ఇంటికి వెళ్లేసరికి ఇంటి ఆవరణలో వేప చెట్టు కింద నలుగురు వ్యక్తులు పేకాడుతూ కనిపించినారు .పోలీసు వారిని చూసి అందులో ముగ్గురు వ్యక్తులు పారిపోయినారు ఒక వ్యక్తిని పట్టుకొనగా తన పేరు షేక్ లాలు పీర్ సాహెబ్ ఇతను మరియు ఇతని స్నేహితులైన ముక్కర అంకారావు ,నూకమల్ల సుందరయ్య ,కొమ్ము వీరబాబులు మధ్యాహ్నం నుంచి పేకాట ఆడుతున్నట్లుగా ఒప్పుకున్నారు. అతని వద్ద నుండి మూడు పేక బాక్సులను మరియు నాలుగు వేల రూపాయలను, రెండు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

## సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్

తుంగతుర్తి, మార్చి 19,(ప్రజా జ్యోతి)
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎం వి ఎన్ భవన్ లో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాయుధ పోరాట యోధురాలు,వీర వనిత మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో యువత పోరాడాలని,ఆమె జీవితం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఆమె అందించిన పోరాట స్ఫూర్తిని,మానవతా విలువలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మల్లు స్వరాజ్యం జీవితమంతా త్యాగాలమయం అని జీవితాంతం నిరుపేదల అభ్యున్నతి కోసం పరితపించారని గుర్తు చేశారు. 16 సంవత్సరాల వయసులోనే ఉద్యమంలోకి వచ్చి భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన పోరాటంలో పాల్గొన్నారని అన్నారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రజా



సమస్యలపై ఆమె తన వాణిని వినిపించారని,తెలుగు రాష్ట్రాల్లో ప్రజా ఉద్యమాల నిర్వహణలో మహిళలకు స్వరాజ్యం జీవితం ఆదర్శం అన్నారు.వారి ఆశయాల అమలుకు ప్రతి ఒక్కరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్, జాజుగల్ల ముత్తయ్య, ఉప్పుల సోమయ్య, పాలబిందెల జానయ్య, వెంకటరత్నం, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ సరదా.... ఉసురు తీసింది

## విద్యుత్ షాక్ తో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

మిర్యాలగూడ, మార్చి 19,(ప్రజాజ్యోతి):
మధ్యాహ్న భోజన విరామంలో ఆటవిడుపుగా క్రికెట్ ఆడాలన్న సరదా... ఓ యువకుడి ప్రాణం బలి తీసుకోగా ... మరో యువకుడిని తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలోకి నెట్టింది. ఈ విషాదకర సంఘటన మిర్యాలగూడ మండలం లోని వెంకటాద్రిపాలెం సమీపంలో ఆర్ఎస్ గోడౌన్స్ వద్ద చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం. వెంకటాద్రిపాలెం పారిశ్రామిక వాడకు చెందిన చింతపల్లి పవన్ కళ్యాణ్ (19 ), పూజ దుర్గ లు ఆర్ఎస్ గోడౌన్ లో పర్యవేక్షకుడిగా, నంబర్ బాయ్ గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో సరదాగా క్రికెట్



ఆడేందుకు కాంపౌండ్ గోడ దూకేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో గోడ పైకి ఎక్కి చెట్టును పట్టుకున్నాడు. గోడ పై భాగంలో 33 కెవి విద్యుత్ సరఫరా తీగలు ఉండటంతో, కండక్టర్ కేబుల్ చెట్టుకు తగిలి విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి కళ్యాణ్ చక్రవర్తి అక్కడికక్కడే మృతి చెందగా, దుర్గ తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన బంధువులు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఉండటంతో, మెరుగైన చికిత్స కోసం నల్లగొండ కేంద్ర ఆస్పత్రికి తరలించారు. మృతుని తండ్రి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా చేతికి అంది వచ్చిన కొడుకు విద్యుత్ షాక్ తో అకాల మృత్యువాత పడటంతో తల్లిదండ్రులు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని

రామన్నపేట మార్చి 19 (ప్రజాజ్యోతి):
రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు హైదరాబాద్ లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు నిర్వహించారు . ఈ పోటీలలో



జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.శ్రీ లక్ష్మీ చందన తల్లిదండ్రులు వెలుగు చంద్ర శేఖర్ లింగమని గ్రామం ఎలికట్టే ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు మార్చి 28, 29, 30 న ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో బిలాయి జిల్లా లో జరగబోయే జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు . ఎంపికైన విద్యార్థినిని కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి , సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని శ్రీ లక్ష్మీ చందన ఉత్తమ ప్రతిభను కనబరిచి రామిని రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ లు కాంగ్రెస్ నాయకులు అభినందించారు

# ఘనంగా యోగ మాస్టర్ సమాధి దినోత్సవ వేడుకలు

హుజూర్ నగర్ మార్చి 19 (ప్రజా జ్యోతి)
వరల్డ్ ప్రాణిక్ హీలింగ్ సెంటర్ ఫౌండర్ యోగ గ్రాండ్ మాస్టర్ చోవా కోక్ సూయి మహా సమాధి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.బుధవారం గ్రాండ్ మాస్టర్ చోవా కోక్ సూయి మహా సమాధి అయ్యి పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హీలింగ్ సెంటర్ ఫౌండర్ సభ్యులు పట్టణం లోని నిరుపేదలకు నిత్యవసర



వస్తువులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యరగాని రామకృష్ణ , పాలూరి అంజయ్య , పానుగంటి రాజేష్, పెండేల కనకారావు, బొల్ల వెంకటేశ్వర్లు , బెల్లంకొండ శ్రీనివాస్ మొదలైన వారు పాల్గొన్నారు.

# వరిలో మెడవిరుపు తెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ వాడాలి

- ఏవో రుష్యేంద్రమణి

మిర్యాలగూడ, మార్చి 19,( ప్రజాజ్యోతి):



దామచర్ల మండలం కొండ్రపోలు గ్రామంలో బుధవారం వరి పొలాల ను సందర్శించారు మండల వ్యవసాయ అధికారి ఋష్యేంద్రమణి. వరి క్షేత్రాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మెడ విరుపు తెగులు గమనించారు. దీని నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6గ్రాముల చొప్పున పిచికారి చేసుకోవాలని రైతులను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి అజ్మీర సైదులు, రైతులు వై చిన్న సైదు లు ,గంగరాజు,శ్రీకాంత్, రమేష్ ,కోటయ్య ,సతీష్ ,పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ, బీసీలకు 42,రిజర్వేషన్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

## మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి

అడ్డగూడూర్ మార్చి19 (ప్రజా జ్యోతి)



అడ్డగూడూర్ మండల కేంద్రం లో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర శాసనసభలో బిల్లుకు ఆమోదం తెలిపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ,తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర మంత్రులకి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఫ్లెక్సీ ఫోటోకి పాలాభిషేకం చేసిన అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి ,అనంతరం ఆయన మాట్లాడుతు ఎస్సి వర్గీకరణ,బీసీ 42 శాతంరిజర్వేషన్ లను సాధించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది,కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గ ల అభివృద్ధి ధ్యేయం గా ముందుకు సాగుతుంది అని అన్నారు, దానికి నిదర్శనం బీసీ బిల్లు,ఎస్సి వర్గీకరణ బిల్లులు అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి , మోత్కూర్ మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, పార్టీ సీనియర్ నాయకుడు పాశం సత్యనారాయణ, టీపీసీసీ నాయకుడు ఇటికాల చిరంజీవి, చేడేచంద్రయ్య, , కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు పొట్టెపాక బాలరాజు, బాలెం సైదులు,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ నాయకులు ,మహిళ నాయకులు ,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈనెల 21 నుండి పదవ తరగతి పరీక్షలు

చిట్యాల మార్చి 19(ప్రజా జ్యోతి)
చిట్యాల పట్టణంలో 10వ తరగతి పరీక్షలు మూడు సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ పానుగోతు సైదా నాయక్ తెలిపారు. బుధవారం నాడు పదవ తరగతి పరీక్ష నిర్వహణపై విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి ఏప్రిల్ 2 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలు చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,గ్రీన్ గ్రోవ్ పాఠశాల,న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఈ మూడు సెంటర్లలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు మూడు సెంటర్లలో కలిపి 443 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయునట్లు ఇందులో ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం నుండి 24, ఇంగ్లీష్ మీడియం నుండి 213, ప్రైవేట్ పాఠశాల నుండి 201మంది విద్యార్థులు మొత్తం మూడు సెంటర్లలో కలిపి 443 మంది విద్యార్థులు హాజరు కానునట్లు తెలిపారు. మూడు సెంటర్లలో కలిపి 23 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్స్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**వలిగొండ మార్చి19(ప్రజాజ్యోతి న్యూస్) :** ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి ఆసుపత్రికి వచ్చిన రోగులను వైద్యం ఎలా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా అంకితభావంతో పని చేయాలని అన్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసి అత్యవసర విభాగం సిబ్బంది అందుబాటులు ఉండాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని,విధులకు హాజరు కానీ సీనియర్ అసిస్టెంట్ మానస, ఫార్మసిస్ట్ జగదీశ్వర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.



ఆసుపత్రికి వచ్చిన రోగులను పరీక్షలకు ప్రసివేస్తూ ల్యాబ్ లకు పంపిస్తే చర్యలు తప్పవు అని హెచ్చరించారు. సాధ్యం అయినంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చూడాలని, ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి స్వర్ణ లతా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా బోపని నాగేష్

**మిర్యాలగూడ, మార్చి 19,( ప్రజాజ్యోతి ):** మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా మాడుగుల పల్లి మండలం తోపుచర్ల కు చెందిన బోపని నాగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిర్యాలగూడ పట్టణంలో బుధవారం జరిగిన మాలల ఆత్మగౌరవ సభలో నగేష్ ను జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, రాష్ట్ర అధ్యక్షుడు చిక్కుడు గుండాలు లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా మాలల సమస్యలపై గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ హోదాలలో



పనిచేశానన్నారు. అనేక ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించానన్నారు. తన శ్రమను గుర్తించి జాతీయ కార్యవర్గం జిల్లా అధ్యక్షుడిగా ఏర్పాటు చేయడంపై వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ మాలల సమస్యల కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పెరుమాళ్ళ ధనమ్మ, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు తాళ్లపల్లి సురేష్, తదితరులు ఉన్నారు.

# యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డులో దివ్యాంగులకు అవకాశం కల్పించాలి : గుజ్జ అశోక్

**ఆలేరు, మార్చి 19(ప్రజాజ్యోతి):** త్వరలో ఏర్పాటు కానున్న యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డులో దివ్యాంగులకు చోటు కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుజ్జ అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం వారికి సమాన అవకాశాలు అందించాల్సిన అవసరం ఉందని



పేర్కొన్నారు. యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకంలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దివ్యాంగులకు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు లభించాలి. యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డులో సభ్యత్వం కల్పించడం ద్వారా వారికి సామాజిక న్యాయం జరిగేలా చూడాలి అని గుజ్జ అశోక్ అన్నారు.ఈ అంశంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి దివ్యాంగుల హక్కులను పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కేటీఆర్ జిల్లా పర్యటన విజయవంతం చేయాలి

## - మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్ న్యాయవాది నగేష్ రాథోడ్

**హుజూర్ నగర్ మార్చి 19 (ప్రజా జ్యోతి)** సూర్యాపేట జిల్లా కేంద్రంలో నేడు జరుగు కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్ న్యాయవాది నగేష్ రాథోడ్ కోరారు. బుధవారం పట్టనం లోని ఆర్ అండ్ బి బంగ్లా నందు గిరిజన ముఖ్య నాయకులు సమావేశం లో నాయకులు మాట్లాడుతూ సూర్యపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి అధ్యక్షతన, హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పర్యవేక్షణ లో సూర్యాపేట నందు జరుగు మాజీమంత్రి కేటీఆర్ పర్యటనను నియోజకవర్గంలోని గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పేర్కొన్నారు. కార్యక్రమంలో బాలు, బానోతు చిరంజీవి,అజ్మీరా కృష్ణ, అజ్మీరా గోబ్రియ, భూక్యా సైదా, అజ్మీరా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రేపటి నుండి పది పరీక్షలు ఏర్పాట్లు పూర్తి, పరీక్ష రాయనున్న 467 మంది

**దామరచర్ల, మార్చి 19,( ప్రజాజ్యోతి):**



ఎస్ఎస్సి పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 3 వరకు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి ఎం. బాలాజీ నాయక్ బుధవా రం తెలిపారు. మండల పరిధిలో దామరచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 149 మంది , దామరచర్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల/కళాశాల లో 180 మంది , కొండ్రపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 138 మంది మొత్తం మూడు పరీక్షా కేంద్రాలలో 467 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవు తున్నారని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో డ్యూయల్ డెస్క్ బెంచీలు, అన్ని తరగతులకు ఫ్యాన్లు లైట్లు, మూత్రశాలలు, మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, విద్యార్థులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా స్వేచ్ఛాయుత వాతావ రణంలో పరీక్షలు రాసే విధంగా పాఠశాల స్థాయిలోనే కౌన్సిలింగ్ ఇచ్చామని,తల్లిదండ్రులు సకాలంలో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు హాజర య్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల తహసిల్దార్ ఆదేశానుసారం పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# కొలనుపాకలో చలో జనగాం పోస్టర్ ఆవిష్కరణ

**గోడపత్రికను ఆవిష్కరిస్తున్న గౌడ సంఘం నాయకులు**



**ఆలేరు, మార్చి 19(ప్రజాజ్యోతి):** ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో "చలో జనగాం" పోస్టర్‌ను ఆవిష్కరించారు. బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ కాటమయ్య ఆలయంలో జరిగిన కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మాసాపేట రాజు గౌడ్ మాట్లాడుతూ, ఈ నెల 21న జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని తలపెట్టిన ఒకరోజు దీక్ష కార్యక్రమాన్ని గౌడ సంఘాల సమన్వయంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న పాలించిన కోటలను పర్యాటక ప్రాంతాలుగా ప్రకటించాలని, ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న నామకరణం చేయాలని గౌడ సంఘం విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాప రాజు గౌడ్, సోమలింగం గౌడ్, బిక్షపతి గౌడ్, రమేష్ గౌడ్, కాలంధర్ గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. జనగాంలో జరిగే ఒకరోజు దీక్షలో గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



**మిర్యాలగూడ, మార్చి 19,( ప్రజాజ్యోతి ):** అసెంబ్లీలో బిసి, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు చట్టబద్ధత కల్పిస్తూ ఏకగ్రీవంగా ఆమోదించటంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మేనిఫెస్టో లో పార్టీ ప్రకటించిన విధంగా, రాహుల్ గాంధీ మార్గదర్శకంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మాట తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ బిసి బిల్లు కు, దళితుల సంక్షేమం కోసం ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఏకగ్రీవంగా ఆమోదం సాధించారన్నారు. దీనికి సహకరించిన జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్, జిల్లా యూత్ నాయకుడు ధనావత్ సిద్దు నాయక్, మాజీ సర్పంచులు ఎల్.వి సత్యనారాయణ, బంటు కిరణ్, కొమ్ము దాసు, ఎస్ డి ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయ లక్ష్మి

**మునగాల మార్చి 19 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేస్తూ నివాళులర్పిస్తున్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భారతదేశానికి సమాజ మార్పులలో మహిళల హక్కుల పరిరక్షణలో అగ్రగామిగానిలిచిన మన మల్లు స్వరాజ్యం సమాజానికి చేసిన సేవలకు అందరి మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారు చిన్నతనంలోనే ఆమెకు సమాజసేవ పట్ల నిబద్ధత ఏర్పడింది పేదల హక్కులు కాపాడటమే కాకుండా మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అంతం వారు చేసిన ఉద్యమాలు నిర్వహించిన పోరాటాలు యువత కోసం చేసిన కార్యాలు మన అందరికీ మార్గదర్శకంగా నిలిచాయి ప్రతి మహిళా ప్రతి పేదవాడు సమాజంలో సమాన హక్కుల పొందాలని ఆమె ఎప్పటికప్పుడు చెప్పేవారు ఆమె చేసిన కృషి



వల్ల ఈ సమాజంలో మార్పులు మొదలయ్యాయి మల్లు స్వరాజ్యం గారి పని పోరాటాలు మన వంతు బాధ్యతలు గుర్తుచేస్తాయి ఈరోజు ఆమెను స్మరించుకుంటూ ఆమె చూపిన మార్గంలో మనమందరము నడుచుకుంటూ సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆశిస్తున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో సాయమ్మ , రేణుకా , నాగమ్మ , మణెమ్మ , సునీత ఇంకా పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఎండిన వరి పంటకు నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు డిమాండ్

**గుండాల, మార్చి 19(ప్రజా జ్యోతి)**
గుండాల మండలంలో ఎండిపోయిన వరి పంట పొలాలకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నూనెగూడెంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధులు సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించి మాట్లాడుతూ మండలంలో దాదాపు 200 ఎకరాలకు పైగా వరి పంట నీరు లేక ఎండిపోయిందని,వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి నోటి కాడికి




వచ్చే దశలో వరి ఎండిపోతుంటే రైతులు ఎండిపోయిన పొలాలను చూసి తల్లడిల్లుతున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు స్పందించి చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ,మల్లెబోయిన బాలయ్య,తూనం సైదులు, సోమయ్య పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు అవకతవకలకి పాల్పడితే కఠిన చర్యలు

### సామాన్యులకి నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

**సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 19(ప్రజాజ్యోతి):**
సామాన్యులకి నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సివిల్ సప్లై అధికారులతో,హుజూర్నగర్ డివిజన్ లోని 7 మండలాల రేషన్ డీలర్ల అధ్యక్ష, కార్యదర్శులతో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు డీలర్ల సమస్యలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకి ఒక్కసారి రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహిస్తామని అప్పుడు వారి సమస్యలను తమకు ప్రత్యక్షంగా తెలియపరిస్తే ఒక్కొక్క సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.రేషన్ డీలర్లు రాజకీయ పార్టీల సమావేశాలకి హాజరు కాకూడదని తెలిపారు.రేషన్ డీలర్లు విధి నిర్వహణలో అవకతవకలకి పాల్పడితే డీలర్ షిప్ రద్దు చేయటం జరుగుతుందని,క్రిమినల్



కేసు లాంటి కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.ఈ సమావేశంలో డి ఎస్ ఓ రాజేశ్వర్,డి యమ్ ప్రసాద్,ఏ సి ఎస్ ఓ శ్రీనివాస రెడ్డి,రేషన్ డీలర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమ బడ్జెట్

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 19, (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదల సంక్షేమ బడ్జెట్ గా ఉన్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీల ను అమలుపరిచే విధంగా 1,28,000 కోట్ల రూపాయలను కేటాయించడం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్నారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి, విద్య,



ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కులు పద్దులను నిర్ణయించారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేసే విధంగా ఉందని జక్కలి ఐలయ్య యాదవ్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా స్వామివారి వసంతోత్సవం

**మోతె మార్చి 19( ప్రజాజ్యోతి):**



బుధవారం మోతే మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వసంతోత్సవం ఆలయ చైర్మన్ కొండపల్లి వెంకటలక్ష్మి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వసంతోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకుని వసంతోత్సవ కార్యక్రమంలో పాల్గొని తన్మయం పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ మామిడి వెంకటేశ్వర్లు, కలగాని ఉపేందర్, కలగాని నరసయ్య పులి సైదులు పోగుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

**రామన్నపేట మార్చి 19 ప్రజా జ్యోతి**




మహనీయుల జీవిత చరిత్రలను చదవడం ద్వారా వారి వారు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య, జిల్లా విద్యాశాఖాధికారి కే. సత్యనారాయణ తెలిపారు. బుధవారం మండలంలోని వెల్లంకి ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ విలువైన సమయాన్ని చదువు కోసం ఉపయోగించాలని. మంచి ఫలితాలను సాధించడం ద్వారా ఉన్నత స్థితికి చేరుకోవాలని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి దాతలు గ్రామస్తుల అందించిన సహకారం ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థులకు హాల్ టికెట్లను పరీక్షా పేర్లను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూరు శాతం హాజరు కలిగిన విద్యార్థులను సన్మానించారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు మాక్ అసెంబ్లీ అందరిని అలరించాయి. ప్రధానోపాధ్యాయుడు టి .సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో మండల విద్యాధికారి జ్యోతి మాజీ సర్పంచి కూరెళ్ల నరసింహ చారి ఏఎపీసీ చైర్మన్ ఉదయరాని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భయం వీడి పరీక్షలు సిద్ధం కావాలి: ప్రిన్సిపాల్ సులోచన...

**నడిగూడెం, మార్చి 19, ప్రజా జ్యోతి:**



పదవ తరగతి విద్యార్థులు ఫైనల్ ఎగ్జామ్స్ ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు రాయాలని మండలం లోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సులోచన అన్నారు.పాఠశాల పూర్వ విద్యార్థులు తరుణ్, గిరి లు పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల భయం వీడి పరీక్షలు సిద్ధం కావాలని అన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య,సైదులు,లక్ష్మి,మల్లిక, వైదేహి,రమ్య, నాగమణి, రజియా,కరుణ,కుమారి,త్రివేణి,జ్యోతి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో "సబ్బండ వర్గాలకు సమన్యాయం"

### -మండల యాదవ సంఘం అధ్యక్షులు ఇట్టమునిమహేష్ యాదవ్

**భూదాన్ పోచంపల్లి, మార్చి 19 (ప్రజాజ్యోతి)**



కాంగ్రెస్ ప్రభుత్వంలో నేడు సబ్బండ వర్గాలకు సమన్యాయం జరగడం హర్షించదగ్గ విషయమని మండల యాదవ సంఘం అధ్యక్షులు ఇట్టముని మహేష్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం ఎస్సీలకు 18 ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ప్రకటించి అసెంబ్లీలో ఆమోదింపజేసి బిల్లుని పార్లమెంటుకు పంపించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కుల శంకర్ యాదవ్ జక్కుల దశరథ్ యాదవ్ కనేమోని శంకర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమించాలి

## డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్




**మిర్యాలగూడ, మార్చి 19,( ప్రజాజ్యోతి ):** భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమిం చాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ కోరారు.బుధవారం మిర్యాలగూడ లో ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదా నాయక్ అధ్యక్షతన "అందరికి సమాన విద్యా ఉపాధికై" అనే అంశంపై నిర్వహించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆనాడు భగత్ సింగ్ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యంతో అందరికీ విద్య,అందరికీ ఉపాధి కొరకు పోరాడి నూనూగు మీసాల వయసులో ఉరికంబాన్ని ముద్దాడారని తెలిపారు.ప్రస్తుత పాలక ప్రభుత్వాలు సమానమైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందించడంలో విఫలమవుతున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు మెస్ కాస్మోటిక్స్ చార్జీలు స్కాలర్షిప్పుకాయిలు,సంక్షేమ హాస్టల్ లకు సొంత భవనాలు,ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు కాలేజీలు స్కిల్ డెవలప్మెంట్యూనివర్సిటీ లు ఏర్పాటు చేయాలని డిమాండ్చేశారు.అదేవిధంగా ఎన్నికల హామీలో భాగంగా యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్చేశారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాల న్నారు.వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదలచేయాలన్నారు. నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సెమినార్ లో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను,ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు ముడావత్ జగన్, దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ వీరన్న,ఇందు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే : నందిరెడ్డి ఇంద్రారెడ్డి



**చింతలపాలెం మార్చి 19 (ప్రజాజ్యోతి):** ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు.

చింతలపాలెం మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కలిగిస్తూ అసెంబ్లీ లో ఆమోదించడం పై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఎన్నో ఏళ్ల దశాబ్దాల పోరాటానికి శాశ్వత పరిష్కారం చూపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. బిల్లు ఆమోదానికి ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ చైర్మన్ గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విశేష కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోర్తాల సీతారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, మతిన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు చింత్రియాల సురేందర్, వెంకట్ రెడ్డి, గుడిసె వెంకట్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, బాలచంద్రుడు, వీరబాబు, రవి, ఏసు, రామారావు, సంతోష్ రెడ్డి, అంకరాజు, కాంగ్రెస్, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరిన గంటల్లోనే దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత



**తుంగతుర్తి, మార్చి 19, (ప్రజా జ్యోతి)** స్పందించే హృదయం ఉండాలే కానీ... పనులు పూర్తైయేందుకు ఎంతసేపు. అడిగింది, కోరింది చెంతకు చేరేంత సేపే. అన్నీ పనులు కాకపోయిన కొన్ని పనులు మాత్రం ఈ విధంగానే జరిగిపోతుంటాయి. ఈ విషయాన్నే జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నిరూపించారు.మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన నిరుపేద దివ్యాంగుడు మధు తన అమ్మమ్మ దగ్గర ఉంటూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనుటకు రోజు గ్రామం నుండి బడికి భూమిపై పాకుతూ వెళుతున్న పరిస్థితిని సామాజిక మాధ్యమాల ద్వారా చూసి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ స్పందించి డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహారావుకు బాధితుడికి ట్రై సైకిల్ అందజేయవలసిందిగా ఆదేశించారు. బుధవారం ఉదయం అధికారి గొట్టిపర్తి గ్రామానికి వచ్చి మధుకు తన ఇంటి వద్ద మహిళ శిశు దివ్యాంగుల మరి వయోవృద్ధుల శాఖ సిబ్బంది చే ట్రై సైకిల్ అందజేశారు. పుట్టుకతోనే దివ్యాంగుడైన మధు తన బాధను వివరించి బ్యాటరీ ట్రై సైకిల్ మంజూరు చేయాల్సిందిగా సామాజిక మాధ్యమాల ద్వారా కోరగా తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ వార్తను చూసిన గంటల వ్యవధిలోనే ఆ అబ్బాయికి ట్రై సైకిల్ను తెప్పించి అందజేశారు. దీనిపై బాధితుడి కుటుంబ సభ్యులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలపగా గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు.

# కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి..ఘనంగా నివాళులు

## భూమికోసం భుక్తి కోసం పీడితే ప్రజల

## ఎట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని సాగిన రైతాంగ సాయుధ పోరాటం



**మునగాల మార్చి 19 (ప్రజా జ్యోతి):** వీర తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా మునగాల మండల కేంద్రంలో సుందరయ్య స్మారక భవనము నందు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, చందా చంద్రయ్య,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. బుధవారం మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సభ చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుల బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం నిజాం రాజు రాచరిక పాలన, దొరల భూస్వాముల వెట్టి చాకిరి వ్యతిరేకంగా మట్టి మనసుల గుండె చప్పుడై సమ సమాజం కోసం సాయుధ పోరు సమరమై దొరల పెత్తందారు విధానాన్ని నేలా కూల్చిన మహా వీర వనిత మల్లు స్వరాజ్యం అని అన్నారు. నేటి యువతకు ఆమె జీవితం ఆదర్శప్రాయం నేటి పాలకుల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత పనిచేయాల్సిన అవసరం ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బి కృష్ణారెడ్డి, ఎస్ పిచ్చయ్య, డి ఉపేందర్, జి మల్లారెడ్డి, ఎన్ సైదులు, బి సుందరయ్య, ఎస్ నాగరాజు, కె ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి వేడుకలు



**నిడమనూరు, మార్చి19(ప్రజాజ్యోతి):** తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి వేడుకను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిడమనూరు మండలంలోని వేంపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మలికంటి చంద్ర శేఖర్, కుంచెం శేఖర్. వెంపటి మహేష్, నడ్డి నాగరాజు, కూడలి నాగరాజు, యాదయ్య, ప్రసాద్ తదితరులు, పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాను అరికడదాం

## ఎస్ఐ చలికంటి నరేష్



**గరిడేపల్లి,మార్చి 18(ప్రజా జ్యోతి):** మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి సమష్టి కృషి చేయ్యాలని ఎస్ఐ చలికంటి నరేష్ కోరారు.బుధవారం సూర్యాపేట గరిడేపల్లి సంఘ మిత్ర కార్యాలయంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రపంచంలో మూడో అతిపెద్ద వ్యవస్థీకృత నేరంగా మానవ అక్రమ రవాణా ఉండడం పై ఆవేదన వ్యక్తం చేశారు.దీంట్లో మానవ హక్కుల ఉల్లంఘనతో అమాయకులు జీవితాలు బలి అవుతున్నాయన్నారు.బాలలు అక్రమ రవాణాకు గురైతే 100 కి లేదా 1098 కి,ఉమెన్స్ 181 నెంబర్స్ కి సమాచారం ఇవ్వాలని అన్నారు.మానవ అక్రమ రవాణా అరికట్టడంలో స్వచ్ఛంద సంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు.మానవ అక్రమ రవాణా కి పాల్పడే వారికి కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్,సీసీ సుజాత తది తరులు పాల్గొన్నారు.

# రాయిని గుట్టపై చెలరేగిన మంటలు

## బావుల వద్ద సాటర్లు దగ్ధం

## మధ్యాహ్నం నుంచి రాత్రి తొమ్మిది వరకు అగని మంటలు



**నాంపల్లి,మార్చి,19(ప్రజా జ్యోతి):** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో రాయిని గుట్టపై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వివరాల్లోకి వెళితే తిరుమలగిరిలోని ఒక రైతు తన పొలంలో ఉన్న తాటిబొత్త కమ్మలకు నిప్పంటించడంతో అది కాస్త నిప్పు చెలరేగడంతో గుట్టపై ఉన్న చెట్ల పొదలకు అంటుకొని గుట్టపై ఉన్న చెట్లు పూర్తిగా కాలిపోయాయి. దాంతో మరో గుట్టకు నిప్పంటుకొని గుట్టపై చెట్లన్ని దగ్ధమయ్యాయి. గుట్టపై మేతకు వెళ్ళిన జీవాలు మంటల్లో ఎన్ని దగ్ధమయ్యాయి తెలియని పరిస్థితి.. అంతటితో ఆగకుండా మంటలు మండలంలోని వడ్డేపల్లి, లింగోటం గ్రామాల్లోకి వ్యాపించి రైతుల బావుల వద్ద ఉన్న కరెంటు సాటర్లు కాలిపోయాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మధ్యాహ్నం సమయంలో చెలరేగిన మంటలు రాత్రి తొమ్మిది దాటిన ఆగలేదు. సంబంధిత అటవీశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి మంటలు గ్రామాల్లోని ఇళ్లళ్లకు రాకుండా ఆర్పేయాలని ప్రజలు కోరుతున్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.

# జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లు ఏర్పాటు చేయాలి:డిపిస్సి శివరాం రెడ్డి

**చిట్యాల మార్చి 19(ప్రజా జ్యోతి)** హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఆరు లైన్ ల రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండగా చిట్యాల మండలం పెద్ద కాపర్తి ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ ను నల్లగొండ డిపిస్సి శివరామిరెడ్డి పరిశీలించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్లు దీర్ఘకాలిక సవరణలు ఏర్పాటు చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్సేసి అధికారులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి సిఐ కైగురి నాగరాజు చిట్యాల ఎస్ఐ నకిరేకల్ ధర్మ తదితరులు పాల్గొన్నారు.